ప్రజాశక్తి
శుక్రవారం 29 ఆగస్టు 2025
8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

విశాఖ వేదికగా రాజకీయ కాక



పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో పవన్

- ఒకవైపు 'సేనతో సేనాని' పేరిట పవన్ భేటీలు
- మరోవైపు మంత్రి లోకేష్ పర్యటన
- నేడు సిఎం చంద్రబాబు రాక

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్రంలో 'కూటమి' ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది తర్వాత ఒక్కసారిగా కూటమి పార్టీల్లోగల టిడిపి, జనసేన నేతలు విశాఖలో వరస పర్యటనలకు దిగారు. సేనతో సేనాని పేర జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఈ నెల 28 నుంచి 30 వరకూ విశాఖలో పలు కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. వెంటనే టిడిపి అధినేత చంద్రబాబు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ కూడా 29, 30 తేదీల్లో ప్రభుత్వ, అధికారిక కార్యక్రమాల షెడ్యూల్‌తో విశాఖ పర్యటనలకు తెరతీశారు. దీంతో ఎందుకు ఒకేసారి వేర్వేరుగా రెండు పార్టీలకు చెందిన ప్రముఖ నేతల పర్యటనలు జరుగుతున్నాయన్న చర్చ అంతటా సాగుతోంది. రాజకీయంగా ఆ రెండు పార్టీల మధ్య ఏదైనా కోల్డ్‌వార్ సాగుతుందా ?, పార్టీ సంస్థాగత వ్యవహారాలు ఇప్పుడే అకస్మాత్తుగా పవన్‌కు ఎందుకు గుర్తొచ్చాయి..? అనే చర్చ కూడా విశాఖ రాజకీయ వర్గాల్లో నడుస్తోంది. పవన్ విశాఖ రాకతో జనసేన పార్టీ నేతల్లో జోష్ వచ్చింది. విశాఖ నగరం అంతటా పవన్ ఫ్లెక్సీలు, కటౌట్‌లు భారీగా దర్శనమిచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖపై దృష్టిసారించడం వెనక అమరావతికీ, విశాఖకూ సమాన ప్రాధాన్యం ఇస్తున్నామన్న సంకేతం ఉత్తరాంధ్ర ప్రజల్లోకి వచ్చేలా టిడిపి, జనసేనలు ప్రయత్నాలు చేస్తున్నట్లు వరస సమావేశాలు స్పష్టం చేస్తున్నాయి. జనసేన పార్టీ అధినేత పవన్ తమ పార్టీ కేడర్‌కు చేరువయ్యేందుకు మూడు రోజుల పాటు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు టిడిపి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఏకబిగువున సమావేశాలు రెండు రోజుల పాటు శుక్ర, శనివారాల్లో మిగతా 2లో..

విశాఖ చేరుకున్న లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న నేతలు

కురుసుర సబ్‌మెరైన్ వద్ద ప్రో కబడ్డీ కప్‌తో క్రీడాకారులు

నేటి నుండి ప్రో కబడ్డీ టోర్నీ

తొలి మ్యాచ్‌లో తలపడనున్న తమిళ్ తలైవాస్ - తెలుగు టైటాన్స్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : క్రీడాభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ శుక్రవారం ఆరంభం కానుంది. ఏడేళ్ల తర్వాత విశాఖ వేదికగా జరగనున్న ఈ పోటీలు జాతీయ క్రీడా దినోత్సవం నాడు ప్రారంభం కానున్నాయి ఈ సందర్భంగా విశాఖపట్నంలోని నోవాటల్ వేదికగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మషాల్ స్పోర్ట్స్ బిజినెస్ హెడ్, ప్రో కబడ్డీ లీగ్ చైర్మన్ అనుపం గోస్వామి మాట్లాడుతూ అభిమానులను ఆటకు మరింత చేరువ చేసేలా రూపొందించిన ఈ సరికొత్త ఫార్మేట్‌తో ఈ సీజన్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు టైటాన్స్ కెప్టెన్ విజయ్ మాలిక్ మాట్లాడుతూ ఈ సీజన్ అత్యంత పోటీగా ఉంటుందని తెలిపారు. తమిళ తలైవాస్ కెప్టెన్ పవన్ సేహ్రా వత్ మాట్లాడుతూ ఆతిథ్య జట్టుతో పోరుతో సీజన్ ప్రారంభించడం మరింత స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. మీడియా సమావేశానికి ముందు పికెఎల్‌లో పోటీ పడుతున్న 12 జట్ల కెప్టెన్లు 1971 ఇండో-పాక్ యుద్ధ వీరగాథకు సాక్ష్యంగా నిలిచిన ఐఎన్ఎస్ కురుసురా సబ్‌మెరైన్‌ను సందర్శించారు. ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ స్టార్ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం అవుతుందని, డిస్నీ ప్లస్ హాట్ స్టార్ యాప్‌లో లైవ్ స్ట్రీమ్ చూడవచ్చునని నిర్వాహకులు తెలిపారు.

బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయొద్దు

వార్త 7లో..

నేడు విశాఖ వేదికగా జాతీయ క్రీడా దినోత్సవం

వార్త 2లో..

ఆటో కార్మికులకు న్యాయం చేయాలి

వార్త 5లో..

సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న అధికారులు

'మెగా డిఎస్‌సి' సర్టిఫికెట్ల వెరిఫికేషన్

ప్రజాశక్తి - ఉక్కునగరం : మెగా డిఎస్‌సిలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉక్కునగరంలోని విశాఖ విమల విద్యాలయంలో గురువారం జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ జరిగిన ఈ ప్రక్రియలో సుమారు 815 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. తొలి రోజు ఉదయం 9 గంటలకే వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. విద్యార్హతా సర్టిఫికెట్లు, ఇటీవల జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రం, అంగవైకల్య ధ్రువీకరణ పత్రం, కాల్ లెటర్‌లో సూచించిన అన్ని సర్టిఫికెట్లు, గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించిన జిరాక్స్ కాపీలు, ఐదు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో ఉద్యోగార్థులు హాజరయ్యారు.

విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలు

- స్మార్ట్ మీటర్లను అడ్డుకుంటాం
- పలుచోట్ల ప్రతిజ్ఞా దినంలో వక్తలు

విశాఖలో ప్రతిజ్ఞ చేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

బషీర్‌భాగ్ విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో రానున్న కాలంలో స్మార్ట్ మీటర్లు, విద్యుత్ భారాలపై ఉధృత పోరాటాలు నిర్వహించనున్నామని పలువురు వక్తలు అన్నారు. గురువారం విద్యుత్ అమరవీరుల సంస్మరణ, ప్రతిజ్ఞ కార్యక్రమాలు విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో పలుచోట్ల జరిగాయి.

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రపంచ బ్యాంకు ఆదేశాలకు అనుగుణంగా గత చంద్రబాబు ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణల కారణంగా ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించి, ప్రజలపై పెనుభారాలు మోపారని, దీనికి వ్యతిరేకంగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం జరిగిందని, దీనిలో వామపక్ష పార్టీలు ప్రధాన భూమిక పోషించాయని ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ, వామపక్ష పార్టీల నాయకులు తెలిపారు. 2000 ఆగస్టు 28న బషీర్‌బాగ్‌లో జరిగిన విద్యుత్ భారాల వ్యతిరేక ఉద్యమంపై చంద్రబాబు ప్రభుత్వం పోలీస్ కాల్పుల దమనకాండకు పూనుకుందన్నారు. ఆ కాల్పుల్లో విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి అశువులు బాశారన్నారు. ఆ మారణకాండ జరిగి నేటికి 25 సంవత్సరాలు పూర్తయిందని తెలిపారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యాన గురువారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విద్యుత్ అమరవీరుల సంస్మరణ, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. తొలుత విద్యుత్ అమరవీరుల స్తూపం వద్ద అందరూ శ్రద్ధాంజలి ఘటించారు. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు కార్యక్రమానికి హాజరైన ప్రజలచే మిగతా 2లో..

అనకాపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న లోకనాథం తదితరులు

మొదటి పేజీ తరువాయి..

విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలు

'ప్రతిజ్ఞ' 'చేయించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎం.పైడిరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె.రెహమాన్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉత్తరాంధ్ర కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ ప్రజాపోరు జిల్లా కార్యదర్శి కె.దేవ సహాయం మాట్లాడారు. కేంద్రం, రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా ప్రపంచ బ్యాంకు ఆదేశిత సంస్కరణలనే అమలు చేస్తున్నారని, దీనిలో భాగంగానే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం. రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం విద్యుత్తు రంగం మొత్తాన్ని అదానీ వంటి కార్పొరేట్లకు కట్టబెడుతున్నాయని, ప్రజలపై పెను భారాలు వేస్తున్నాయని తెలిపారు. ప్రజా పోరాటం ద్వారా ఆ సంస్కరణలకు పాతర వేయాలని పిలుపునిచ్చారు. 2000 సంవత్సర విద్యుత్తు ఉద్యమంతో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా ఓడిపోయిందని, తరువాత వచ్చిన ప్రభుత్వాలు పదేళ్లపాటు ప్రజలపై విద్యుత్ భారాలు వేయలేని పరిస్థితి ఏర్పడిందని, ఇది ప్రజా ఉద్యమ ఫలితమని గుర్తుచేశారు. నేటికీ చంద్రబాబు తీరుమారలేదన్నారు. ఆయనతో పవన్ కల్యాణ్, బిజెపి నేతలు జతకట్టి ప్రపంచ బ్యాంకు విధానాలను రాష్ట్రంలో కొనసాగిస్తున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలోనూ బయటికి చెప్పకుండా ప్రపంచ బ్యాంకు విధానాలనే విద్యుత్ రంగంలో అమలు చేశారని తెలిపారు. విద్యుత్తు రంగం ప్రైవేటీకరణలో భాగమే అదానీ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగింపు అని అన్నారు. వాటికి వ్యతిరేకంగా పోరాడతామని అన్నారు. సిపిఐ, సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.చంద్రశేఖర్, వి.కృష్ణారావుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్కెఎస్వి.కుమార్, బి.పద్మ, పి.మణి, కె.సత్యనారాయణ, క్షేత్రపాల్ రెడ్డి, కె.వనజాక్షి, ఎస్కె.బేగం, బొట్టా ఈశ్వరమ్మ, ఎం.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. కళాకారులు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ, విద్యుత్తు స్మార్ట్ మీటర్లు, ఛార్జీల భారాలను, సంస్కరణలను వ్యతిరేకిస్తూ గేయాలను ఆలపించారు.

అనకాపల్లి : విద్యుత్ అమరవీరుల త్యాగాలను వృథా కానివ్వబోమని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం స్పష్టం చేశారు. తక్షణమే స్మార్ట్ మీటర్ల ప్రక్రియను ప్రభుత్వం నిలిపేయాలని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుల 25వ సంస్మరణ సభలో సిపిఎం అనకాపల్లి మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ అధ్యక్షతన అమరవీరుల చిత్రపటానికి లోకనాథం పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లోకనాథం నాటి విద్యుత్ పోరాట ఘటాన్ని గుర్తుచేశారు. చంద్రబాబు విద్యుత్ సంస్కరణల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించి గద్దెదించారని చెప్పారు. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు చాలా కాలంపాటు విద్యుత్ ఛార్జీలు పెంచడానికి సాహసించలేదన్నారు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆదేశాలకు లొంగి రాష్ట్రంలోని గృహవిద్యుత్ కనెక్షన్లు, వ్యవసాయబోర్లకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టాలని గత వైసిపి ప్రభుత్వం నిర్ణయించి అదానీ, షిరిడి సాయి తదితర కంపెనీలకు కాంట్రాక్టులను కట్టబెట్టిందన్నారు. ఈ వ్యవహారంలో జరిగిన అక్రమాలు, అవినీతిపై నాడు విపక్షంలో ఉన్న టిడిపి వ్యతిరేకించి, హైకోర్టులో పిటిషన్లు వేసిందని, ఇపుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అదే బాటలో నడుస్తోందని మండిపడ్డారు. వేలాదికోట్ల రూపాయల ప్రజాధనం మీటర్ల పేరుతో కార్పొరేట్లకు ధారాదత్తం చేయడంతోపాటు విద్యుత్ భారాలతో ప్రజలను ముంచేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకరరావు విద్యుత్ అమరవీరుల సంస్మరణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వివి.శ్రీనివాసరావు, అల్లు రాజు, బి.ఉమామహేశ్వరరావు, సీనియర్ నాయకులు గండి నాయనబాబు, పెంటకోట శ్రీనివాసరావు, కె.తేలయ్యబాబు, కె.సుభాషిణి, మళ్ల చంద్రశేఖర్, జె.రమేష్‌బాబు, సిహెచ్.సూర్యనారాయణ, వాణిశ్రీ, మంగతాయారు, బి. నూక అప్పారావు పాల్గొన్నారు.

విశాఖ వేదికగా రాజకీయ కాక

నిర్వహించడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. గురువారం మధ్యాహ్నం 3 గంటల తర్వాత జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో పవన్ పార్టీకి సంబంధించి ప్రసంగిస్తూ ఎందులోనూ పార్టీని విలీనం చేయబోమనే సంకేతాలు తమ కేడర్‌కు ఇచ్చారు. తొలి నుంచీ పార్టీ కోసం పనిచేసిన నియోజకవర్గ స్థాయి నాయకులందరికీ ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఈ నెల 30న విశాఖలోని ఇందిర ప్రియదర్శిని స్టేడియంలో జరగనున్న విస్తృత స్థాయి సమావేశం ప్రధానంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి, ఉపాధి కల్పన, మహిళల రక్షణ అంశాలపై దృష్టిపెడుతుందని పవన్ వెల్లడించారు. కూటమి బలోపేతం, జనసేన సంస్థాగత బలం విస్తరణే జనసేన మూడు రోజుల పర్యటన లక్ష్యంగా ఉన్నట్లు చర్చ సాగుతోంది.

ఉపాధ్యాయుడు నెట్టడంతో.. విద్యార్థికి గాయాలు

ప్రజాశక్తి - మధురవాడ : ఉపాధ్యాయుడు నెట్టడంతో విద్యార్థి చేయి విరిగిన ఘటన జివిఎంసి ఏడో వార్డు పరిధిలో ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాల్లోకి వెళ్తే.. డాక్‌యార్డు కాలానీకి చెందిన నరేష్ తనుష్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 26న అదే పాఠశాలకు చెందిన మరో విద్యార్థితో గొడవ జరిగింది. ఆ సమయంలో అక్కడ ఉన్న ఉపాధ్యాయుడు మందలించి ఇద్దరినీ విడదీయబోయాడు. ఆ క్రమంలో నరేష్‌ను బలంగా నెట్టడంతో అతడు బల్లపై పడిపోయాడు. దీంతో చేయి విరిగింది. అనంతరం తల్లిదండ్రులు ఆసుపత్రిలో చేర్పించారు. ఈ వ్యవహారంలో పాఠశాల యాజమాన్యం సకాలంలో స్పందించలేదంటూ విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు శుక్రవారం పాఠశాల వద్ద ఆందోళన నిర్వహించారు. సమాచారం తెలుసుకున్న పిఎం.పాలెం పోలీసులు, విద్యాశాఖ అధికారులు పాఠశాలకు చేరుకొని వివరాలు సేకరించారు. దర్యాప్తు అనంతరం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేడు నగరంలో చంద్రబాబు బిజీబిజీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : శుక్రవారం జరుగనున్న ఇండియా ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్, ఇతర సమావేశాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖకు రానున్నారు. ఈ సందర్భంగా ఆయన పర్యటన వివరాలను ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు గురువారం రాత్రి విడుదల చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఉదయం 10 గంటలకు హెలికాప్టర్ ద్వారా ఉండవల్లిలోని తన నివాసం నుండి చంద్రబాబు బయలుదేరి 11.15 గంటలకు నేవెల్ కోస్టల్ బ్యాటరీ వద్ద ఉన్న హెలిపాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుండి 11.20 గంటలకు బయలుదేరి 11.25 గంటలకు బీచ్ రోడ్‌లోని నోవాటెల్ హోటల్‌కు వస్తారు.

అనంతరం 11.45 నుండి 12.45 గంటల వరకు ఇండియా ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌లో పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు బీచ్ రోడ్డులోని నోవాటెల్ హోటల్ నుండి బయలుదేరి ఆర్కె బీచ్ వద్ద ఉన్న కాళీమాతా టెంపుల్ వద్దకు చేరుకుంటారు. అక్కడ హాప్ ఆఫ్ - హాప్ ఆన్ డబుల్ డెక్కర్ ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభిస్తారు. అక్కడి 1.10 గంటలకు బయలుదేరి ఋషికొండ వద్ద ఉన్న రాడిసన్ బ్లూ హోటల్‌కు చేరుకుని 1.30 గంటల నుండి 3.45 గంటల వరకు గ్రిఫిన్ ఫౌండర్ నెట్ వర్క్స్ సమావేశంలో పాల్గొంటారు.

సమావేశం అనంతరం 3.50 గంటలకు అక్కడి నుండి బయలుదేరి 4.10 గంటలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు చేరుకుని 4.20 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరి బెంగళూరు వెళతారు.

పోలీసు బ్యారెక్స్ గోడ కూలి ఐదుగురికి గాయాలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : దక్షిణ నియోజవర్గంలోని 35వ వార్డు పరిధి దుర్గా కాలనీ కల్లు పాకల ప్రాంతంలో పోలీస్ బ్యారెక్స్‌కు చెందిన అతి పురాతనమైన గోడ కూలిన సంఘటనలో ఐదుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. గోడను ఆనుకొని ఉన్న వినాయక మండపం, తోపుడు బండ్లు, మోటారు సైకిళ్ళు దెబ్బతిన్నాయి. అర్ధరాత్రి జరిగిన సంఘటనలో గాయపడ్డ వారిని కెజిహెచ్‌కు తరలించారు. వారికి ఎటువంటి ప్రాణాపాయమూ లేదని పోలీసులు తెలిపారు. విషయం తెలియడంతో నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అలాగే టిడిపి దక్షిణ ఇంచార్జ్, ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్, 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, టిడిపి వార్డ్ అధ్యక్షుడు బుచ్చా రామిరెడ్డి ఆ ప్రాంతానికి వెళ్లి, పరిశీలించారు. సంఘటనలో గాయపడ్డ వారికి అన్ని విధాల వైద్యసేవలు అందిస్తామని, దెబ్బతిన్న తోపుడుబండ్లకు, మోటారు సైకిళ్లకు నష్టపరిహారం చెల్లించే విధంగా కృషి చేస్తామని సీతంరాజు సుధాకర్ హామీ ఇచ్చారు. వరుసగా నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పురాతనమైన గోడ నాని కూలిపోయిందని సుధాకర్ చెప్పారు.

గోడ కూలిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సీతంరాజు సుధాకర్

నిరసన తెలుపుతున్న ఆశా కార్యకర్తలు

సఖి వన్ స్టాప్ సెంటర్ సేవలు పెంచాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కెజిహెచ్‌లో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్‌ను జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మజుందర్ ఆకస్మికంగా సందర్శించారు. వన్ స్టాప్ సెంటర్ అందిస్తున్న సేవలను, బాధితుల వివరాలను తెలుసుకుని, వారికి ఇంకా మెరుగైన సేవలు అందించవలసిందిగా సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఒఎస్‌సి సిబ్బంది, జిల్లా మహిళా సాధికారత అధికారి ఎంవి.రామలక్ష్మి, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రకటన చేయాలని స్టీల్‌ప్లాంట్ హెచ్ఎంఎస్, సిఐటియు మద్దిలపాలెం జోన్ నాయకులు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద వినాయక చవితి రోజైన బుధవారం దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మద్దిలపాలెం జోన్ కార్యదర్శి పి.వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపడానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఇప్పటికే తొలగించిన 4500 మంది స్టీల్ కాంట్రాక్ట్ కార్మికులను విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు దొమ్మేటి అప్పారావు, సూరిబాబు, రాజ్ కుమార్, సిఐటియు నాయకులు కె. కుమారి, పీతల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల వేతనాలు పెంచాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం సాయంత్రం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి.మణి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.పద్మ, వి.మేరీ, కోశాధికారి వై.సీతారత్నం, దయానా, వి.జయలక్ష్మి, లీలావతి, వరలక్ష్మి, పద్మ, కుమారి, సరస్వతి, సన్యాసి, పైడమ్మ, ఆదిలక్ష్మి, అన్నపూర్ణ, శ్యామల, వెంకటలక్ష్మి, భారతి పాల్గొన్నారు.

నేడు విశాఖ వేదికగా జాతీయ క్రీడా దినోత్సవం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జాతీయ క్రీడా దినోత్సవాన్ని విశాఖపట్నంలో ఎయు కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసామని శాప్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. గురువారం మధ్యాహ్నం ఎయు కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్‌ను స్మరించుకుంటూ గతానికి భిన్నంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహిస్తున్నామని, ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION)::: AT VISAKHAPATNAM
O.S.No. 149 of 2025

Between:
Gujjari (Pasupuleti) SharaWinnifred, ... Plaintiff
And:
1. GunduVenkata Krishna Jaggarao,
2. GunduVenkata Rama Karthik, ... Defendants

NOTICE

To,
1.GunduVenkata Krishna Jaggarao, S/o Late Venkateswararao, age: 56 yrs., TILES MART, D.No.6-147/2, MSR Layout, Madhurawada, Visakhapatnam-530 048.
2.GunduVenkata Rama Karthik, S/o GunduVenkata Krishna Jaggarao, age: 34 yrs., TILES MART, D.No.6-147/2, MSR Layout, Madhurawada, Visakhapatnam-530 048

The above named Plaintiff filed a suit for Eviction, against Defendant-1 & 2 with certain prayers and the Hon'ble court was pleased to order summons to Defendant-1 & 2by way of substitute service requiring Defendant-1 & 2 appearance before the Hon'ble court on 02-09-2025, at 10:30 A.M.

Therefore, Defendant-1 & 2 are hereby informed as per the orders of the Hon'ble II Addl. Civil Judge (Senior Division), Visakhapatnam to appear in person or through an Advocate before the Hon'ble court on 02-09-2025, at 10:30 A.M. without fail or otherwise, Hon'ble court will proceed further in your absence.

G. VIJAY BHASKAR
ADVOCATE,
#29-6-4/2, Lalitha Colony, Dabagardens, Visakhapatnam-20.
Cell : 9440147128, 8247842427
Visakhapatnam,
Date:25-08-2025

IN THE HON'BLE COURT OF THE II ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION)::: AT VISAKHAPATNAM
IA.No. 463/2025 IN O.S.No.149/2025

Between:
Gujjari (Pasupuleti) SharaWinnifred, ... Plaintiff
And:
1. GunduVenkata Krishna Jaggarao,
2. GunduVenkata Rama Karthik, ... Defendants

NOTICE

To,
1.GunduVenkata Krishna Jaggarao, S/o Late Venkateswararao, age: 56 yrs., TILES MART, D.No.6-147/2, MSR Layout, Madhurawada, Visakhapatnam-530 048.
2.GunduVenkata Rama Karthik, S/o GunduVenkata Krishna Jaggarao, age: 34 yrs., TILES MART, D.No.6-147/2, MSR Layout, Madhurawada, Visakhapatnam-530 048

The above named Petitioner/ Plaintiff filed a suit for Eviction, against Respondent-1 & 2/Defendant-1 & 2 with certain prayers and the Hon'ble court was pleased to order summons to Respondent-1 & 2/Defendant-1 & 2 by way of substitute service requiring Respondent-1 & 2/Defendant-1 & 2 appearance before the Hon'ble court on 02-09-2025, at 10:30 A.M. There fore, Respondent-1 & 2/Defendant-1 & 2 are hereby informed as per the orders of the Hon'ble II Addl. Civil Judge (Senior Division), Visakha patnam to appear in person or through an Advocate before the Hon'ble court on 02-09-2025, at 10:30 A.M. without fail or otherwise, Hon'ble court will proceed further in your absence.

G. VIJAY BHASKAR
ADVOCATE,
#29-6-4/2, Lalitha Colony, Dabagardens, Visakhapatnam-20.
Visakhapatnam, Cell : 9440147128,
Date:25-08-2025 8247842427

భీమిలిలో మహిళా ఎస్ఇజెడ్

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

చంద్రంపాలెం పాఠశాలలో ఎఐ ల్యాబ్‌ను పరిశీలిస్తున్న గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -మధురవాడ : మధురవాడ, భీమిలి నియోజకవర్గంలో ప్రత్యేక మహిళా స్పెషల్ ఎకనమిక్ జోన్ (ఎస్ఇజెడ్) ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఈ ప్రతిపాదనను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా అంగీకరించారని తెలిపారు. మధురవాడ వి - కన్వెన్షన్‌లో గురువారం నిర్వహించిన స్త్రీ శక్తి పథకం సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆవిర్భావం నుంచి మహిళలకు టిడిపి అండగా నిలిచిందన్నారు. ఆస్తిలో సమాన వాటా హక్కు, మహిళా రిజర్వేషన్లు.. తదితర విప్లవాత్మక సంస్కరణలతో మహిళ సంక్షేమం దిశగా పాటుపడిన తెలుగుదేశానికి తెలుగింటి ఆడపడుచులు వెన్నెముకగా అభివర్ణించారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం సిఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన డ్వాక్రా సంఘాల విజయం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. చట్ట సభల్లో కూడా మహిళ రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా టిడిపి పోరాటం చేస్తోందని చెప్పారు. ఇళ్ల పట్టాలు, రుణాలు మహిళల పేరు మీద ప్రభుత్వం అందిస్తుందన్నారు. మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డికి మహిళలపై గౌరవం లేదని, ఆస్తి కోసం తల్లిని, చెల్లిని కోర్టుకు ఈడ్చారని విమర్శించారు.

విశాఖ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలంలోనే 80 శాతం హామీలు నెరవేర్చామని వెల్లడించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, ఆనందపురం ఎంపిడిఒ జానకి, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, పిల్లా మంగమ్మ, మొల్లి హేమలత, నాయకులు కురుమిన లీలావతి, బోయి రమాదేవి, వానపల్లి లక్ష్మి, మంగాదేవి, నందిని తదితరులు పాల్గొన్నారు.

చంద్రంపాలెం స్కూల్‌ను సందర్శించిన గంటా

విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ శుక్రవారం చంద్రంపాలెం స్కూల్‌ను సందర్శించనున్న నేపథ్యంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ఏర్పాట్లు పరిశీలించారు. సెయింట్ సాఫ్ట్ వేర్ కంపెనీ రూ.8 కోట్ల సిఎస్ఆర్. నిధులతో భీమిలి నియోజకవర్గం పరిధిలోని 28 ప్రభుత్వ హైస్కూళ్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ల్యాబ్స్ ఏర్పాటు చేసింది. శుక్రవారం చంద్రంపాలెం హైస్కూల్‌లో లోకేష్ ప్రారంభించనున్నారు. సెయింట్ సిఎస్ఆర్ ప్రతినిధి పివిఎస్.శర్మ పాల్గొన్నారు.

వంటావార్పులో రైతులు

నష్టపరిహారం చెల్లించే వరకూ వంటావార్పు

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని కృష్ణాపురం గ్రామంలో సుమారు 60 మంది రైతులు సర్వే నంబర్ 88.93లో ఉన్న భూములు 60 ఎకరాలు సర్వే పూర్తి చేసి నష్టపరిహారం చెల్లించే వరకు వంటావార్పు కార్యక్రమాన్ని కొనసాగిస్తామని సిపిఎం నాయకులు అప్పలనాయుడు, సూర్యనారాయణ స్పష్టంచేశారు. 11 రోజులుగా కొనసాగుతున్న వంటావార్పు కార్యక్రమానికి గురువారం సిపిఎం నాయకులు వచ్చి రైతులకు మద్దతు తెలిపారు. రైతుల కష్టాలను అధికారులు గుర్తించి తప్పనిసరిగా భూమికి తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, సూరిబాబు, అప్పలరాజు, అప్పలనాయుడు, నారాయణరావు పాల్గొన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ శ్రీభరత్

అభిలాష్ 'యక్ష ప్రైడ్' ప్రారంభం

ప్రజాశక్తి- ఆనందపురం : రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న అభిలాష్ కనస్ట్రక్షన్స్ విశాఖపట్నంలో మరో ప్రాజెక్ట్‌ను ఆవిష్కరించింది. ఆనందపురం జాతీయ రహదారి, సత్య కల్యాణ అపార్ట్‌మెంట్ సమీపంలో ఏర్పాటుచేసిన గేటెడ్ కమ్యూనిటీ 'యక్ష ప్రైడ్' ను విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సౌకర్యాలు, విశిష్టమైన డిజైన్‌తో నిర్మాణం జరపడం, లాభాపేక్ష కాకుండా నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ నిర్మాణాలు చేపట్టడాన్ని అభినందించారు.

అభిలాష్ కనస్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అభిలాష్, డైరెక్టర్ దివ్య అభిలాష్ మాట్లాడుతూ, గేటెడ్ కమ్యూనిటీలో 40 ప్రత్యేక లగ్జరీ విల్లాలు, 264 ప్రీమియం అపార్ట్‌మెంట్‌లు అత్యాధునిక సౌకర్యాలు, ప్రపంచ స్థాయి ఆర్కిటెక్చర్‌తో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు, కస్టమర్లు పాల్గొన్నారు.

పిఎసిఎస్ చైర్మన్ నాగరాజుకు సన్మానం

ప్రజాశక్తి- ఆనందపురం: వేములవలస పిఎసిఎస్ చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన రౌతు నాగరాజుకు భీమిలి, ఆనందపురం, పద్మనాభం, తగరపువలస ప్రెస్ క్లబ్ సభ్యులు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, నాగరాజు పిఎసిఎస్ చైర్మన్‌గా ఎన్నికవడం గర్వకారణంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. రౌతు నాగరాజు మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు ఈ గొప్ప అవకాశం కల్పించిన జనసేన వ్యవస్థాపకులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు, భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల అభ్యున్నతికి సహకార సంఘాన్ని బలోపేతం చేస్తూ, రైతులకు మరిన్ని లాభాలు చేకూరేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో డబ్బీరు విజయ్‌కుమార్, అప్పలరాజు, డి.చినశ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, రాము, ఈశ్వర్ కుమార్, రాము, శంకర్, త్రిమూర్తులు, ఆదిరాజు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దినోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి -భీమునిపట్నం : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యాయామ విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేఖ జెండా ఊపి ప్రారంభించారు. క్రీడా దినోత్సవ ప్రాధాన్యతను ఆమె విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సిహెచ్.విష్ణుమూర్తి, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ బి.ప్రసాదరావు, అధ్యాపకులు బి.సహదేవుడు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు, ఫిజికల్ డైరెక్టర్ పి.గౌరీశంకర్ పాల్గొన్నారు.

తగరపువలసలో...

తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం ఉత్సాహంగా నిర్వహించారు. క్రీడా మైదానంలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, షటిల్ బాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీవాణి ప్రారంభించారు. క్రీడల ద్వారా మానసికోల్లాసం, శారీరక దారుఢ్యం సమకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి మెమొంటోలు అందజేశారు.

ఇండియన్ ఆర్మీకి గీతం విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థికి 'ఇండియన్ ఆర్మీ'లో పనిచేసే అరుదైన అవకాశం లభించింది. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ద్వారా బ్యాచులర్ ఆఫ్ కంప్యూటర్స్ అప్లికేషన్స్ (బిసిఎ) విద్యను పూర్తిచేసుకున్న వినీల్ దీక్షిత్ ఈ ఘనతను సాధించాడు. విశ్వవిద్యాలయంలోని ఎన్‌సిసి నేవీ విభాగంలో కేడెట్‌గా ఎంపికైన వినీల్ దీక్షిత్ క్రమశిక్షణ, అంకితభావం, కఠిన పరిస్థితులను ఎదుర్కొనే ధైర్యం గల ఉత్తమ కేడెట్‌గా జాతీయ స్థాయిలో రిపబ్లిక్ డే పెరేడ్‌కు గతంలో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాడు. గీతం విద్యార్థి ప్రతిభను గుర్తిస్తూ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు (ఎస్ఎస్‌బి) ఈ ఏడాది ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ కింద ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమిలో శిక్షణకు ఎంపిక చేసింది. శిక్షణ అనంతరం భారత రక్షణ దళాలలో ఆఫీసర్ కేడర్‌లో పనిచేసే అవకాశం వినీల్ దీక్షత్‌కు లభించనుంది. కాగా వినీల్ దీక్షిత్ ప్రతిభను గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం ఎన్‌సిసి అధికారులు అభినందించారు.

నేడు 'ఫిన్‌టెక్ ఒలింపియాడ్'

ప్రజాశక్తి-మధురవాడ : ఫిన్‌టెక్ రంగంలో యువ ప్రతిభను ప్రోత్సహించడానికి ఇండియన్ ఫిన్‌టెక్ ఫోరమ్ ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా ఈ నెల 29వ తేదీన రాష్ట్రస్థాయి ఫిన్‌టెక్ ఒలింపియాడ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఇండియన్ ఫిన్‌టెక్ ఫోరమ్ సిఇఒ నిపాదత్తా తెలిపారు. అసోసియేషన్ ఆఫ్ మూచ్యువల్ ఫండ్స్ ఇండియా (ఎఎమ్ఎఫ్ఐ), జిరోదా, క్యాష్‌రిచ్, యుటిఐ మూచ్యువల్ ఫండ్ సౌజన్యంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఒలింపియాడ్‌లో భాగంగా దేశ ఆర్థికరంగంపైన, ఆర్థిక అక్షరాశ్యతపైన, పెట్టుబడులకు, సంబంధించిన ఆర్థిక అంశాలపైన నిపుణులు విద్యార్థులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. అంధ్రప్రదేశ్‌లోని వివిధ విద్యాలయాల నుంచి విద్యార్థులు ఈ ఒలింపియాడ్‌లో పాల్గొనున్నారని వెల్లడించారు. ఫిన్‌టెక్ పరిజ్ఞానంపై విద్యార్థులకు పోటీలను నిర్వహించి విజేతలకు సర్టిఫికేట్‌లు, నగదు బహుమతి అందజేస్తామన్నారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన ముగ్గురు విజేతలకు జాతీయ స్థాయిలో నిర్వహించే ఫిన్‌టెక్ ఒలింపియాడ్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు.

సిలిండర్ పేలుడు మృతుని కుటుంబానికి చెక్కు

ప్రజాశక్తి - ఆరిలోవ : ఫిషింగ్ హార్బర్ వద్ద వెల్డింగ్ షాపులో ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో మృతి చెందిన ఆరిలోవ కాలనీ, రాజీవ్‌నగర్‌కు చెందిన తాండ్రంగి సన్యాసిరావు (40) కుటుంబానికి రూ.10 లక్షల చెక్కును గురువారం అందజేశారు. రాజీవ్‌నగర్‌లో నివాసముంటున్న మృతుడు భార్య తాండ్రింగి సంతోషి ఇంటికి స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, చినగదిలి తహశీల్దార్ పాల్ కిరణ్ వెళ్లి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ, మృతుడు సన్యాసిరావు తెలుగుదేశం సభ్యత్వం ఉన్నందున త్వరలో పార్టీ తరపున రూ.5 లక్షల చెక్కును కూడా అందజేయనున్నట్టు తెలిపారు. దీంతో పాటు ఆయన పిల్లల చదువుకు కూడా సహాయం చేయనున్నట్టు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు, వార్డు అధ్యక్షులు గాడి సత్యం, 12వ వార్డు ఇన్‌ఛార్జి ఒమ్మి అప్పలరాజు, పార్లమెంటు పార్టీ సెక్రటరీ ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి పోలారావు, బసవ దేవుళ్ల పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి, తహశీల్దార్

ఆర్ఎంపిలకు అవగాహన

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న వక్తలు

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో సుమారు 44 మంది రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ (ఆర్ఎంపి) ఉన్నారని, వీరికి ప్రతి ఆరు నెలలకు ఒకసారి రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారులతో వైద్యం నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని పద్మనాభం మండల పరిషత్ అధ్యక్షులు కె.రాంబాబు సూచించారు. మండలంలోని ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరలో గురువారం ఆర్ఎంపి వైద్యుల కు అవగాహన కార్యక్రమాన్ని రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి లీలా ప్రసాదు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ, కోవిడ్ సమయంలో గ్రామస్థాయిలో ఆర్ఎంపి వైద్యులు ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. గ్రామస్థాయిలో వైద్యులుగా ఉన్న ఆర్ఎంపిలు వచ్చిన రోగికి అవసరమైన మందును ఇవ్వాలని సూచించారు. కొంతమంది ఎక్కువ మోతాదుతో మందులు ఇవ్వడం వల్ల పలు సమస్యలు వస్తున్నాయని, మీ పరిధి దాటి మందులు ఇవ్వకుండా, రేవిడి పిహెచ్‌సికి పంపించాలని సూచించారు.

రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లీలా ప్రసాదు మాట్లాడుతూ, రోగుల నుండి ఫిర్యాదు వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. గ్రామస్థాయిలో ఆర్ఎంపిల పాత్ర కీలకమైనదని, పరిధిని మించి వెళ్లకుండా అనుభవంతోనే వైద్యం అందించాలని సూచించారు. అంతకుమించిన వైద్యం చేస్తే వికటిస్తుందన్నారు. ప్రతి ఒక్క ఆర్ఎంపీ వద్దా కేసు పుస్తకం తప్పనిసరిగా ఉండాలన్నారు. రోజూ వచ్చిన రోగులు వివరాలు తీసుకొని వారికి ఇచ్చిన మందులను అందులో నమోదు చేయాలని, లేకుంటే సర్టిఫికెట్లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షులు జోషి, పద్మనాభ మండల కార్యదర్శి రమణ, ఉపాధ్యక్షులు జి.చిరంజీవి, రమణ, శంకర్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

కామాక్షినగర్‌లో బోరు ఏర్పాటు

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డు పరిధి నగర శివారు ప్రాంతమైన కామాక్షినగర్‌లో జివిఎంసి ఆధ్వర్యాన నీటి బోరును గురువారం వేశారు. నీటి కొరతతో ఇబ్బంది పడుతున్నట్లు ఇటీవల కాలనీ వాసులు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి గురువారం బోరు వేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి అధ్యక్షులు పాత్రకండ ధర్మారావు, మహిళా అధ్యక్షులు మజ్జి రమణి, ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేష్, క్లస్టర్ ఇన్‌ఛార్జి తురకపూడి బాలస్వామి, జివిఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయివేటుకు గేట్లు తెరిచిన స్టీల్ యాజమాన్యం

స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు అయోధ్యరామ్

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్ ప్లాంట్‌ను 46 విభాగాలుగా విడగొట్టి ప్రయివేటుకు బార్లా గేట్లు తెరిచిన యాజమాన్య వైఖరిని తక్షణం మార్చుకోవాలని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. కోల్‌కత్తాలో గురువారం నిర్వహించిన అఖిలభారత స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ సమావేశంలో అయోధ్యరామ్ మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్‌ను పూర్తిగా ప్రయివేటీకరిస్తామంటే ప్రజలు తిరుగుబడతారని యాజమాన్యం కొత్త పద్ధతిలో ప్లాంట్‌లో విభాగాలను ప్రయివేటుకు అప్పగించే విధంగా చర్యలు చేపట్టిందని వివరించారు. యాజమాన్యం అనాలోచిత చర్యలతో ప్లాంట్ అస్తవ్యస్తంగా తయారైందని ఆవేదన వ్యక్తంచేశారు. పూర్తిస్థాయి ఉత్పత్తి చేయడానికి అవసరమైన ముడి పదార్థాలు అందుబాటులో లేక ఉత్పత్తికి అంతరాయం కలుగుతోందని తెలిపారు. సకాలంలో జీతాలు చెల్లించకుండా యాజమాన్యం కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులపై కక్ష సాధింపు చర్యగా ప్రయివేటు కాంట్రాక్టు లేబర్‌ను ఉపాధికి దూరం చేస్తున్నారని, అది ప్రశ్నించినా, కార్మిక హక్కులపై ప్రశ్నించినా క్రమశిక్షణ పేరుతో కార్మికులకు, నాయకులకు షోకాజు నోటీసులు ఇస్తున్నారని తెలిపారు. దీనిపై స్పందించిన సిఐటియు అఖిలభారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ మాట్లాడుతూ మీరు ఒంటరి కాదని దేశవ్యాప్తంగా ఉన్న స్టీల్ పరిశ్రమల కార్మిక వర్గం మీకు అండగా ఉంటుందని చెప్పారు. ఈ సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్వహించే విధంగా తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి, పి.శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అయోధ్యరామ్

అభివృద్ధిలో ఎన్జీవోల పాత్ర కీలకం

ప్రజాశక్తి-సీతమ్మధార : అభివృద్ధి కార్యక్రమాల్లో ఎన్జీవోల పాత్ర కీలకమని ఎస్ఆర్‌యు-జివిఎంసి ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస రాజమణి పేర్కొన్నారు. ద్వారకానగర్‌లోని పౌర గ్రంథాలయంలో వైజాగ్ ఎన్జీవో ఫోరం సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. జివిఎంసి నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని కోరారు. తమ సస్టైనబుల్ రెజిలియన్స్ యూనిట్ అందిస్తున్న సేవలు వివరించారు. రిసోర్స్ పర్సన్ సుశాంత్ మాట్లాడుతూ, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులను స్వచ్ఛంద సంస్థలు ఏ విధంగా సేకరించవచ్చో వివరించారు. కాశీశ్వరరావు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలు ఏయే పుస్తకాలు నిర్వహించాలి, అకౌంట్స్ నిర్వహణ, ఆడిటింగ్ తదితర అంశాల గురించి వివరించారు. బాలల హక్కులపై పనిచేస్తున్న చిట్టిబాబు మాట్లాడుతూ, బాలలతో పనిచేస్తున్న సంస్థలు ఏయే రిజిస్ట్రేషన్లు చేయించాలి, ఏ పుస్తకాలు నిర్వహించాలి, ఏ ప్రభుత్వ శాఖలను సంప్రదించాలి తదితర అంశాల మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ ఎన్జీవో ఫోరం అధ్యక్షులు సుబ్బలక్ష్మి, ఉపాధ్యక్షులు డేవిడ్ రాజు, కార్యదర్శి జెవి.రత్నం, కోశాధికారి అబ్దుల్ మునీర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ భాస్కరరావు, డాక్టర్ శశి ప్రభ, ప్రకాశరావు, ప్రజ్ఞాన్ కుమార్ తదితరులు మాట్లాడారు.

బాడీ బిల్డర్ ప్రవీణ్‌కు స్వాగతం

ప్రజాశక్తి-సీతమ్మధార : ఐసిఎన్ ఇండియా సంస్థ ఆధ్వర్యాన హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన జాతీయ బాడీ బిల్డింగ్ పోటీల్లో మూడు స్వర్ణ, ఒక కాంస్య పతకాలను సాధించి నగరానికి చేరుకున్న రాయి ప్రవీణ్‌కుమార్‌కు కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. జాకీర్ హుస్సేన్ నగర్ పరిసర ప్రాంతాల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ప్రవీణ్‌కుమార్‌ను టిడిపి నాయకుడు పోలమరశెట్టి శ్రీను అభినందించారు.

2 నుంచి అప్పన్న వార్షిక పవిత్రోత్సవాలు

ప్రజాశక్తి- వేపగుంట : సింహాచలంలోని శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో సెప్టెంబర్ 2 నుంచి 6వ తేదీ వరకు వార్షిక పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వారి ఉత్సవ మూర్తులైన శ్రీ గోవింద రాజ స్వామి, అమ్మవార్లను కల్యాణ మండపం నందు వేంచేయించి విశేష ఉత్సవము జరపనున్నట్లు పేర్కొన్నారు. ఈ పవిత్రోత్సవాల్లో హోమాలు, వేదపారాయణం, దివ్య ప్రబంధ సేవకాలము, తిరువీధి నిర్వహించనున్నట్లు వివరించారు. పవిత్రోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 2 నుంచి 6వ తేదీ వరకు ఆర్జిత సేవలు, నిత్య కల్యాణం రద్దు చేసినట్లు ప్రకటించారు. సెప్టెంబర్ 2న సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే స్వామి వారి దర్శనం లభించునని తెలిపారు. సెప్టెంబర్ 3 నుంచి 6వ తేదీ వరకు రాత్రి 7 గంటల తర్వాత స్వామి వారి దర్శనాలు ఉండవని వివరించారు.

పవన్ కల్యాణ్‌ను కలిసిన బెహరా

ప్రజాశక్తి -గోపాలపట్నం : నగరానికి విచ్చేసిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను గోపాలపట్నం ప్రాంతానికి చెందిన జనసేన నాయకుడు బెహరా భాస్కరరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి స్వాగతం పలికారు.

బఫర్ జోన్‌గా ప్రకటించాలి

ప్రజాశక్తి -గాజువాక : అక్కిరెడ్డిపాలెం, మింది, పంచవటి రెవెన్యూ గ్రామాల నుంచి 250 మీటర్లు దాటి బఫర్ జోన్ ప్రకటించాలని జెఎసి నాయకులు ప్రగడ చెన్నారావు, సర్వసిద్ధి అనంతలక్ష్మి, మురళీకృష్ణ కోరారు. ఈ మూడు గ్రామాల ప్రజల తరపున జెఎసి నాయకులు కాలుష్య నియంత్రణ మండలి ఆఫీసు వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొల్యూషన్ అధికారి ఎం.ముకుంద మాట్లాడుతూ, ఈ గ్రామాలకు ఆనుకొని గతంలో బిపిసిఎల్ కేటాయించిన స్థలం లీజును అనుమతిని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి కంపెనీని ఏర్పాటు చేయరాదని, గ్రీన్ బెల్ట్‌గా కేటాయించాలని జెఎసి నాయకులు కోరారు. లేకపోతే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

జెఎసి నాయకులతో మాట్లాడుతున్న కాలుష్య నియంత్రణ మండలి అధికారులు

ఉక్కు కాంట్రాక్టు కార్మికుల కేసు వాయిదా

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ ఉక్కులో అక్రమంగా తొలగించిన కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ విశాఖ ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాలు వేసిన కేసుకు సంబంధించి అక్టోబరు 24కు హైదరాబాద్‌లోని ట్రిబ్యునల్ కోర్టు వాయిదా వేసింది. కాంట్రాక్టు కార్మికుల తొలగింపుపై విశాఖలోని రీజనల్ లేబర్ కమిషనర్ సెంట్రల్‌లో ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాలు కేసు వేశాయి. పలు వాయిదాలు తర్వాత కాంట్రాక్టు కార్మికులను అక్రమంగా తొలగించకూడదని ఆర్‌ఎల్‌సి చెప్పినా యాజమాన్యం వినలేదు. దీంతో కేసును హైదరాబాద్‌లో ఉన్న ట్రిబ్యునల్ కోర్టుకు ఆర్‌ఎల్‌సి రిఫర్ చేశారు. ట్రిబ్యునల్ కోర్టు ఆదేశాల మేరకు గురువారం కార్మికుల నుంచి సిఐటియు నాయకులు నమ్మి రమణ, వివి.రమణ, యాజమాన్యం నుంచి డిజిఎం హెచ్ఆర్ సుబేంద్ కర్, కాంట్రాక్టర్ల అసోసియేషన్ నుంచి పి.అప్పలనాయుడు, తిప్పల చక్రధర్‌రెడ్డి, మణి, అప్పారావు హాజరయ్యారు. ఈ కేసును అక్టోబరు 24వ తేదీకి వాయిదా వేశారు.

ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ, ఉక్కు యాజమాన్యం పంతాలకు పోకుండా పునరాలోచించి, తొలగించిన పాత కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకొని స్టీల్‌ప్లాంట్‌ను కాపాడాలని కోరారు. పాత కార్మికులు లేనందున ఆర్‌ఎంహెచ్‌పి తో మరికొన్ని డిపార్ట్‌మెంట్లు దివాలా తీస్తున్నాయని, దీని ప్రభావం ఉత్పత్తిపై పడి నష్టాలు చవి చూడాల్సి వస్తోందని తెలిపారు. కోర్టు తీర్పు కార్మికులకు అనుకూలంగా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎస్‌పిఇఇ గడువు డిసెంబర్ 31

అవగాహన సదస్సులో లారస్ ల్యాబ్స్ యూనిట్ 1, 3 కార్మికులు

ప్రజాశక్తి -గాజువాక : కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన స్కీమ్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎంప్లాయర్ అండ్ ఎంప్లాయీస్ (ఎస్‌పిఇఇ-2025) పథకం గడువు ఈ ఏడాది డిసెంబరు 31 వరకు ఉన్నట్లు గాజువాక ఇఎస్ఐసి బ్రాంచ్ మేనేజర్ లంక కృష్ణప్రసాద్ తెలిపారు. ఈ పథకంపై లారస్ ల్యాబ్ లిమిటెడ్ యూనిట్ 1,3లో యాజమాన్యం, కాంట్రాక్టర్, ఇతర సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పథకంలో ఎవరైనా చేరకపోతే తక్షణమే చేరాలని కోరారు. పదిమందికంటే ఎక్కువమంది కార్మికులు పనిచేస్తున్న కర్మాగార సంస్థలు, సువిధ, ఎంసిఎ, ఇఎస్ఐసి పోర్టల్లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో లారస్ ల్యాబ్స్ యాజమాన్యం, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

దేవుడు విగ్రహాల పేరిట డబ్బు వసూలు దుర్మార్గం

గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -గాజువాక : దేవుడు విగ్రహాలను ఏర్పాటు చేసి, డబ్బులు వసూలు చేయడం దుర్మార్గమని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భక్తి పేరుతో అతిపెద్ద విగ్రహాలు ఏర్పాటుచేసి దేవుడు సేవను వ్యాపారం చేసి ప్రయోజనం పొందాలని చూడటం గౌరవప్రదమైన చర్య కాదని పేర్కొన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, అలా అని క్యూలైన్, పార్కింగ్, షాపులు, అన్నదానం పేరుతో కలెక్షన్లు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని కోరారు. సెక్యులర్ భావాలున్న తాను హిందువుగా వినాయకుడ్ని దర్శించుకోవాలని ఆ కార్యక్రమానికి హాజరయ్యాను తప్ప నిర్వాహకులతో తమకు గాని, కూటమి పార్టీలకు గాని ఎటువంటి సంబంధమూ లేదని చెప్పారు. ఈ విలేకర్ల సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, 87వ కార్పొరేటర్ బొండా జగన్, 75వ డివిజన్ ఇన్‌ఛార్జ్ పులి వెంకటరమణారెడ్డి, టిడిపి నాయకులు సొలపు రామారావు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి-యంత్రాంగం

ములగాడ : జివిఎంసి 62వ వార్డు పరిధి త్రినాథపురం సచివాలయంలో వార్డు టిడిపి అధ్యక్షులు మజ్జి మాలినాయుడు ఆధ్వర్యాన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, టిడిపి వార్డు మహిళా అధ్యక్షులు లక్ష్మి, యూనిట్ ఇన్‌ఛార్జి దొప్ప సన్యాసిరావు, చంద్రశేఖర్, దిలీప్, దుర్గా, శ్రీధర్, కన్నారావు, నీలం రాజు పాల్గొన్నారు.

ఆనందపురం : ఆనందపురం మండలం పొడుగుపాలెం గ్రామంలోని డిపో నంబర్ -4లో 447 స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ ఎడ్ల పోలీసు రమణ, ఎంపిటిసి బంటుబిల్లి అప్పలస్వామి, కర్రోతు సత్యనారాయణ, బంటుబిల్లి అప్పారావు, బంటుబిల్లి లక్ష్మణరావు, లండ వెంకటరమణ, చందక రమణ, బి.బాబ్జీరావు, బి.బంగారాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై షాపుల తొలగింపు

ప్రజాశక్తి -కరాస : స్థానికుల ఫిర్యాదుల మేరకు జివిఎంసి 52వ వార్డు పరిధి కరాసాలో పెట్రోల్ బంకుకు ఆనుకొని రోడ్డుపై పెట్టిన షాపులను టౌన్‌ప్లానింగ్ అధికారులు తొలగించారు. జివిఎంసి జోన్- 5 టౌన్ ప్లానింగ్ అధికారులు గురువారం తొలగించడానికి రాగా షాపు యజమానులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా టౌన్ ప్లానింగ్ అధికారులు టిపిబిఒ సూర్య, గోవింద్, పవన్, కుసుమ, మాధవి, కిషోర్ రెడ్డి షాపులను తొలగింపు చేపట్టారు. రాత్రి సమయంలో ఆకతాయిలు ఈ షాపుల వద్దకు వచ్చి గంజాయి, మద్యం తాగుతున్నారని పరిసర అపార్ట్‌మెంట్ వాసులు ఫిర్యాదుతో టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ షాపులను తొలగించారు.

ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ఉండాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశించారు. నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. వాహనాలు ఎక్కువగా ఉండటంతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న కేసులను వెంటనే క్లియర్ చేసుకోవాలన్నారు. ఎసిపి లక్ష్మణమూర్తి, సిఐ ఉమాకాంత్, ఎస్ఐలు పాల్గొన్నారు.

విరిగిన పలకలు.. ఇబ్బందుల్లో పాదచారులు

ప్రజాశక్తి-వేపగుంట : జివిఎంసి 94వ వార్డు పరిధి కృష్ణానగర్‌లో ఫుట్‌పాత్ పలకలు విరిగి ప్రమాదకరంగా మారింది. ఫుట్‌పాత్‌పై పలకలు విరిగిపోవడంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల గ్రామంలో నగర మేయర్ పీలా శ్రీనివాస్ పర్యటించినప్పుడు స్థానిక నాయకులు ఎర్ర నాగరాజు ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సిమెంట్ పలకలు విరిగిపోవడం వల్ల చాలామంది పాదచారులు గాయాలపాలయ్యారని, ఇక్కడ కొత్త పలకలను ఏర్పాటుచేయాలని కోరారు.

కాలువపై విరిగిన పలకలు

ఆటో కార్మికులకు న్యాయం చేయాలి

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

పరవాడలో నిరసన తెలుపుతున్న ఆటో కార్మికులు

ప్రజాశక్తి - పరవాడ : స్త్రీశక్తి పథకం అమలుతో మహిళలకు ఉచిత ఆర్టిసి బస్ సౌకర్యం కల్పనతో జీవనోపాధి కోల్పోతున్న ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని ఎగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం లంకెలపాలెం జంక్షన్‌తోపాటు పరవాడ తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు భారీ నిరసన చేపట్టారు. లంకెలపాలెం జంక్షన్‌లో జాతీయ రహదారిపై బైఠాయించి కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ నిరుద్యోగులుగా ఉన్న ఆటో కార్మికులు స్వయంఉపాధికి ప్రైవేటు ఫైనాన్స్‌ల వద్ద వడ్డీలకు అప్పులు చేసి ఆటోలను నడుపుతూ జీవనోపాధి పొందేవారన్నారు. ఇపుడు స్త్రీశక్తితో వీరికి బేరాలు లేకపోవడంతో రుణ వాయిదాలు చెల్లించలేని దుస్థితిలో కుటుంబపోషణ భారమైందన్నారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఆటో కార్మికులుగా వ్యతిరేకం కాదని ఇదే సమయంలో ఉపాధి కోల్పోయిన ఆటోకార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించి ఆదుకోవాలని ఏటా వాహనమిత్ర కింద రూ.25వేలు ఆర్థికసాయం అందించాలని, పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్‌పై విధించిన వాట్ వ్యాట్ తగ్గింపు, జిఒ 21 రద్దు, బ్యాంకుల ద్వారా రూ.నాలుగు లక్షల వరకు వడ్డీలేని రాయితీ రుణాలు ఇవ్వాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, ఆటో యూనియన్ రమణ, నర్సింగరావు, గోపి, రవి పాల్గొన్నారు. లంకెలపాలెం, పరవాడ, వాడ చీపురుపల్లి, గీతాంజలి నగర్, మండలంలో ఆటో స్టాండ్‌లలో భారీ ర్యాలీలు, నిరసన చేపట్టారు.

దేవరాపల్లి : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభమైన తర్వాత జీవనోపాధి కోల్పోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఆటోడ్రైవర్లు కోరారు. గురువారంమండల కేంద్రంలో మండల నలుమూలల నుంచి ఆటోడ్రైవర్లు పెద్దఎత్తున చేరుకొని తమకు న్యాయం చేయాలని నిరసన నినాదాలతో ధర్నా నిర్వహించారు. స్త్రీ శక్తి పథకాన్ని కొనసాగిస్తూనే, ఆటో కార్మికులకు న్యాయం చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

గాజువాక : ఆటో కార్మిక సమస్యలపై సెప్టెంబర్ 2న పాత గాజువాకలో జరుగు ధర్నాను జయప్రదం చేయాలని, ఆటో కార్మిక సంఘం నాయకులు డి.రమణ, సిఐటియు నాయకులు ఎం. రాంబాబు కార్మికులకు పిలుపునిచ్చారు. మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల ఆటో కార్మికుల ఉపాధి గండిపడడంతో గాజువాకలో గురువారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఉచిత బస్సుకు తాము వ్యతిరేకం కాదని, ఆటో కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఆటో కార్మికులు నాగు, నూకరాజు, వెంకయ్య, తిరుపతిరావు, వెంకట అప్పారావు, సింహాద్రి, సిహెచ్.ప్రకాష్ పాల్గొన్నారు. సిఐటియు ఆధ్వర్యాన గాజువాక బిసి రోడ్డులో ఆటో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.రాంబాబు, డి.రమణ పాల్గొన్నారు.

ఆనందపురం: వేములవలస కూడలిలో శ్రీలక్ష్మి పైడితల్లమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యాన ఆటో కార్మికులు నిరసన తెలిపారు. శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పతివాడ నర్సింగరావు పాల్గొన్నారు.

దేవరాపల్లిలో ఆటో కార్మికుల నిరసన

గాజువాకలో ఆటో కార్మికుల నిరసన ర్యాలీ

ఐద్వా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఐద్వా నేతలు

ప్రజాశక్తి- రాంబిల్లి : మండల కేంద్రం రాంబిల్లి నాలుగు రోడ్ల కూడలిలో ఐద్వా మహాసభల పోస్టర్లను యూనియన్ అనకాపల్లి జిల్లా జాయింట్ సెక్రెటరీ సిహెచ్ మంగతాయారు ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నెల 31న కశింకోటలో అనకాపల్లి జిల్లా మహాసభలు, అక్టోబర్‌లో 13,14,15 తేదీల్లో జరగనున్న ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా మహాసభల్లో రాంబిల్లి ఎతపేటలో కాలువలు సమస్యలు, స్థానిక మహిళలకు ఉపాధి, మద్యం, ఇతర మత్తు పదార్థాల అమ్మకాలతో ప్రజలుపడుతున్న ఇబ్బందులు, డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీకే రుణాలు, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం అమలుకు వీలుగా రాంబిల్లి మండలానికి మరిన్ని బస్సులు పెంచాలని, మత్స్యకార మహిళలకు ఉపాధి కల్పించాలని బ్రాండిక్స్‌లో మహిళా కార్మికులకు కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలని తదితర సమస్యలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారన్నారు. కార్యక్రమంలో రాజేశ్వరి, లక్ష్మీ భవాని, దేవి జగదీశ్వరి, తలుపులమ్మ, పైడమ్మ మాతమ్మ, కనకమాలక్ష్మి, రామలక్ష్మిచ వెంకటలక్ష్మి, రమణమ్మ వరహాలు పాల్గొన్నారు

కళాకారులకు సత్కారం

కళాకారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాజు

ప్రజాశక్తి -చోడవరం : వినాయక చవితి సందర్భంగా సద్భావ టీం ఆధ్వర్యంలో హార్డింగ్ రెస్ట్ హౌస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 63 అడుగుల వినాయక విగ్రహానికి చూడడానికి జనం పోటెత్తారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విగ్నేశ్వర ఆలయం వద్ద ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు ఆర్థిక సాయంతో ఏర్పాటుచేసిన భక్తి సంగీత విభావరి, కోవెల శ్రీనివాసరావు బందం ఆలపించిన గీతాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగాఉత్సవ కమిటీ సభ్యులు కళాకారులను ఎమ్మెల్యే రాజు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ పసుమర్తి సాంబ, ఎండోమెంట్ ఈవో సత్యనారాయణ, ప్రధాన ఆర్థిక కొడమంచిలి చలపతి, సద్భావన టీం ఫౌండర్ కొప్పాక రాజేష్, కళాకారులు గణేష్, రాజా. పాల్గొన్నారు.

ఏకగవాక్ష విధానంలో ప్రభుత్వ సేవలు

ప్రజాశక్తి-అనకాపల్లి : ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సేవలు ప్రభుత్వం ఏకగవాక్ష విధానంలో అందిస్తోందని జిల్లా పరిశ్రమల అధికారి పి కెపి ప్రసాద్ తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఇఒడిబి అవుట్‌రీచ్ వర్క్‌షాపులో మాట్లాడుతూ 2024 ఆర్థిక సంవత్సరంలో ఇఒడిబి ర్యాంకింగుల కోసం డిపిఐఐటి సర్వే నిర్వహిస్తోందన్నారు. ఈ ఒడిబిలో సేవలు పొందిన 2,600 మంది వినియోగదారులు 18 ప్రభుత్వ శాఖల ద్వారా పొందారన్నారు. ఈ విధానంలో నూతన మార్పులు, రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన సంస్కరణలను ఇఒడిబి ప్రతినిధులకు వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ ప్రతినిధి శ్రీ హర్ష, ఇన్స్పెక్టర్ ఆఫ్ బ్రాయిలర్ వీరభద్రరావు, ఎపిఐఐసి డి జెడ్ఎం సూర్యనారాయణ, కమర్షియల్ టాక్స్ అధికారులు, 78 సంస్థలకు చెందిన 106 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎఆర్ హెచ్‌సి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- అనకాపల్లి : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అనకాపల్లి జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ వి.ఈశ్వరరావు కుటుంబానికి జిల్లా ఎస్‌పి తుహిన్ సిన్హా గురువారం రూ.2,12,200 ఆర్థిక సహాయాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేశారు. డెత్ రిలీఫ్ ఫండ్, కోఆపరేటివ్ త్రిఫ్ట్ ఫండ్, మంత్లీ సబ్‌స్క్రిప్షన్ సంబంధించిన నగదు చెక్‌ను హెడ్ కానిస్టేబుల్ సతీమణి వి.పద్మకు జిల్లా ఎస్పీ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ఎస్‌పి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంకితభావంతో విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది కన్నుమూయడం బాధాకరమని, పోలీసు శాఖ పూర్తిగా అండగా ఉంటుందని కుటుంబానికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ బి.రామకృష్ణ పాల్గొన్నారు.

ఎఆర్ హెచ్‌సి కుటుంబానికి ఆర్థికసాయం

వికలాంగులకు భోజన వితరణ

ప్రజాశక్తి -అచ్యుతాపురం : అచ్యుతాపురం మండల వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో వికలాంగ విద్యార్థులకు గురువారం లలిత జ్యువెలరీ సిబ్బంది మధ్యాహ్న భోజనం సమకూర్చారు. వికలాంగులకు సేవ చేయాలనే ఉద్దేశంతో భోజనం అందజేసినట్లు లలిత జువెలరీ మార్ట్ మేనేజర్ డి.ఎస్.ఎన్ పట్నాయక్ తెలిపారు. కార్యక్రమంలో లలిత జ్యువెలర్స్ పి. శశిభూషణరావు సిబ్బంది పాల్గొన్నారు. మానవతా దక్పథంతో భోజనంసమకూర్చిన లలిత జువెలరీ సిబ్బందికి జాతీయ అవార్డు గ్రహీత పిఎస్‌పి పట్నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి- అనకాపల్లి : ఆర్‌డిఎస్ఎస్ బ్రేకర్ నిర్వహణ పనుల కారణంగా తుమ్మపాల సెక్షన్, 33/11 కెవి అల్లికానుడిపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో గ్రామాలలో ఈనెల 29న శుక్రవారంఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఆపరేషన్స్ విభాగం కశింకోట ఇఇ ఎస్.రామకృష్ణ తెలిపారు.

సబ్బవరం: సబ్బవరం 11కెవి ఎంహెచ్‌క్యూ టౌన్ ఫీడర్‌లో నిర్వహణ, మరమ్మతుల దృష్ట్యా 29న శుక్రవారం ఉదయం 9నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం జరుగుతుందని కశింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. రామకృష్ణ తెలిపారు.

విభిన్న ఆకృతుల్లో గణనాథుడు

విశాఖ నగరంలో పలుచోట్ల కొలువుదీరిన గణనాథులు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఆపరేషన్ సిందూర్, జై హనుమాన్, కొబ్బరి కాయలతో రూపుదిద్దుకున్న వినాయకుని ప్రతిమలను చూసేందుకు నగర వాసులు ఆసక్తికనబరిచారు. సెల్ఫీలు దిగారు. వినాయక మండపాల వద్ద బుధ, గురు వారాల్లో సందడి వాతావరణం నెలకొంది

నోటిఫై చేసిన బార్ అండ్ రెస్టారెంట్ల
దరఖాస్తుకు నేడు తుది గడువు

వి సుధీర్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి

ప్రజాశక్తి -అనకాపల్లి : ఎపి నూతన బార్ విధానం 2025-28 అనుసరించి జివిఎంసి, నర్సీపట్నం ఎలమంచిలి మున్సిపాలిటీల పరిధిలో నోటిఫై చేసిన బార్ అండ్ రెస్టారెంట్ల దరఖాస్తులకు ఈనెల 29 తేదీ సాయంత్రం 6 గంటలలోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వి సుధీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల దరఖాస్తుదారులు రూ.5 లక్షల నాన్ రిఫండబుల్ దరఖాస్తు రుసుము, రూ. పదివేల ప్రాసెసింగ్ ఫీజు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ లేదా హైబ్రిడ్ విధానం ద్వారా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్, అనకాపల్లి కార్యాలయంలో సమర్పించి డ్రా లో పాల్గొనాలన్నారు. బార్ల కేటాయింపు డ్రా 30వ తేదీ ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతుందన్నారు.

సాగు రైతులకు పట్టాలివ్వాలి

- రికార్డుల తారుమారుపై సమగ్ర విచారణ
- కలెక్టరేట్ వద్ద జెపి అగ్రహారం రైతుల ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి : రోలుగుంట మండలం, జేపీ అగ్రహారం గ్రామంలో ఐదు తరాలుగా భూములను సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని, తహశీల్దార్ కృష్ణమూర్తి అక్రమంగా రైతుల భూములపై ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చిన పట్టాలను రద్దు చేయాలని, బాధ్యులైన తహశీల్దార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి గేటు వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవిని రైతు ప్రతినిధులు కలిసి వినతి పత్రం అందజేసి, సమస్యను వివరించారు. ఈ ధర్నాకు మద్దతుగా నిలిచిన ఎపి రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన రావు మాట్లాడుతూ ఐదు తరాలుగా సాగులో ఉన్న రైతులకు పట్టాలివ్వని అధికారులు, అక్రమ పద్ధతిలో ఇనాం భూముల పేరుతో రికార్డులను తారుమారు చేసి ప్రైవేటు వ్యక్తులకు పట్టాలివ్వడం దుర్మార్గమన్నారు. 1956 ఇనాముల రద్దు చట్టం, రైత్వారీ కన్వర్షన్ ప్రకారం 1967లోనే గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 1 నుండి 93 సర్వే నెంబర్ల వరకు సర్వే రికార్డులు, గ్రామపటం, ఎఫ్ఎంబి, ఎఫ్ఎల్ఆర్ రికార్డులు తయారుచేసి రైతులకు రైత్వారీ పట్టాలను (ఫారం -8) ఇచ్చారని, వీటి ఆధారంగా ప్రభుత్వానికి భూమి పన్నులు కూడా చెల్లిస్తున్నారన్నారు. 1976 వరకు నర్సీపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయన్నారు. ఇన్ని రికార్డులు స్పష్టంగా రైతులకే హక్కులు ఉన్నాయని నిరూపిస్తున్నప్పటికీ, అకస్మాత్తుగా ఇనాం భూములని చెప్పి, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, ప్రైవేట్ వ్యక్తులకు,ఎప్పుడో గతించిపోయిన ఇనాం భూముల చట్టం ఆధారంగా పట్టాలు ఇవ్వడం దుర్మార్గమన్నారు. తక్షణమే ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చిన పట్టాలను రద్దుచేయాలని, సాగు రైతులపై దాడులు, భూ ఆక్రమణకు యత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి దీనిపై సమగ్ర విచారణ చేసి సాగురైతులకు న్యాయం చేయాలన్నారు. గ్రామ నాయకులు రొంగలి రమణ, డి బుచ్చిరాజు,దుంగల శంకరరావు,పెట్ల సత్యనారాయణ మాట్లాడుతూ కనీసం క్షేత్రస్థాయిలో రైతుల రికార్డులను పరిశీలించి, నోటీసులు కూడా ఇవ్వకుండా భూ రికార్డులు మార్చారన్నారు. జిల్లా కలెక్టర్ తమకు న్యాయం చేయాలని కోరారు. ధర్నాలో నవయువ సమాఖ్య రాష్ట్ర నాయకులు సందారపు భాస్కరరావు, రైతు కూలీ సంఘం సభ్యులు మరిసా నరేష్ తదితరులు పాల్గొని నాయకత్వం వహించారు. గ్రామ రైతులు ,మహిళలు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముందు నినాదాలతో ధర్నా నిర్వహిస్తున్న రైతులు

ఘనంగా గ్రంథాలయ వార్షికోత్సవం

ఆటల పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి-మునగపాక: మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలో 'జోగినాయుడు మాస్టారు గ్రంథాలయం' 14వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రంథాలయ ఆవరణలో పిల్లలకు డిబేట్, వ్యాసరచనతో పాటుగా పలు రకాల ఆటలు పోటీలు నిర్వహించారు. 29న గ్రంథాలయ వార్షికోత్సవ ముగింపు వేడుకలు, గ్రంథాలయ నిర్మాణ కర్త పెతకం శెట్టి బాబురావు జయంతి నిర్వహిస్తామన్నారు. ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేస్తామని గ్రంథాలయ గౌరవాధ్యక్షులు పెతకంశెట్టి రామజోగినాయుడు, బొడ్డేడ సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో మళ్ల అప్పలనాయుడు, కాంగ్రెసు శ్రీను, కొణతాల శివరామకృష్ణ,మరియు ఆటల పోటీల కోఆర్డినేటర్స్ కొయిలాడ వసంత, సూరిశెట్టి జ్యోతి, కమిటీ సభ్యులు మల్ల జోగినాయుడు, మొల్లేటి రవి, ఆడారి బాలాజీ, బత్తిన నాయుడు, యల్లపు గణేష్, కాంగ్రెసుల హేమేష్ పాల్గొన్నారు.

యూరియా తిప్పలు నేతలకు పట్టవా?

మాట్లాడుతున్న రైతు సంఘం నేత ముత్యాలనాయుడు

ప్రజాశక్తి- కె.కోటపాడు: వరి నాట్లు వేసుకుని యూరియా కోసం రైతులు తిండి తిప్పలు లేకుండా సచివాలయాలు చుట్టూ తిరుగుతున్నా, దొరకని పరిస్థితి పాలకులు కల్పించడం దుర్మార్గమని ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రొంగలి ముత్యాలనాయుడు, మండల కార్యదర్శి వనుము సూర్యనారాయణ విమర్శించారు. గురువారం సూరెడ్డిపాలెం రైతులతో కలిసి కొంతసేపు ధర్నా నిర్వహించారు. ఢిల్లీలో తానేమి చెబితే వెంటనే జరుగుతుందని ప్రగల్భాలు పలుకుతున్న అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, జిల్లా వాసులకు చేసిందేమీ లేదని విమర్శించారు.ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, రైవాడ రిజర్వాయర్ పైనున్న ఏజెన్సీ గ్రామాల్లో చింతలపూడి హైడ్రో పవర్ ప్రాజెక్టు కోసం అదాని కంపెనీ సంస్థలకు చేసిన కృషిలో , ఢిల్లీ పర్యటనలో ఉన్న ఎంపీ సీఎం రమేష్, స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చొరవ చూపితే రైతులకు యూరియా ఎరువుల కొరత ఉండేది కాదన్నారు. ఇప్పటికైనా వారిరువురూ రైతు సమస్యలపై దృష్టి సారించాలని కోరారు.

చీరల పంపిణీ

చీరలు పంపిణీ చేస్తున్న భరత్‌కుమార్

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని ఎఎస్.పేట గ్రామంలో అనకాపల్లి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి మలసాల భరత్ కుమార్ పుట్టినరోజు వేడుకలుఘనంగా జరిగాయి ముందుగా కేక్ కట్ చేసి అభిమానులు పంచారు. అనంతరం పేదలకు చీరలు, పలువురికి నిత్యావసరకులు అందజేశారు కార్యక్రమంలో భరత్ కుమార్ తల్లిదండ్రులు మలశాల రమణరావు, ధనమ్మ, ఎంపిపి కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, వైస్ ఎంపిపిలు పెంటకోట జ్యోతి శ్రీను, నమ్మి మీణాగణేష్ పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు

బాధిత విద్యార్థినికి పరామర్శ

- పరవాడ ప్రభుత్వ కాలేజీని సందర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ శైలజ

ప్రజాశక్తి - పరవాడ : విద్యార్థినులపై లెక్చరర్ అనుచిత ప్రవర్తన ఘటన చోటుచేసుకున్న పరవాడ ప్రభుత్వ జూనియర్ కాలేజీని గురువారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయిపాటి శైలజ సందర్శించారు. బాధిత విద్యార్థినితో స్వయంగా మాట్లాడి పరామర్శించారు. అనంతరం విద్యార్థులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలేజీలలో, పరిసర ప్రాంతాలలో లేదా ఎక్కడైనా ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు విద్యార్థినులు ధైర్యంగా నిలబడాలని, చట్టాలపై అవగాహన ఉంటే సమస్యలను సులభంగా ఎదుర్కొనవచ్చని సూచించారు. మహిళా, శిశు సంక్షేమశాఖ అందించే సేవలు, బేటీ బచావో-బేటీ పడావో ప్రాముఖ్యత, బాల్య వివాహాల నిర్మూలన, మహిళల భద్రతకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై విద్యార్థులకు వివరించారు. పరవాడ డిఎస్‌పి మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం పోలీసు విభాగం అందించే సేవలు, ఉమెన్ హెల్ప్‌లైన్ 181, పోలీసు ఎమర్జెన్సీ నంబర్లు 100, 101, బాలల హెల్ప్‌లైన్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 వంటి వాటి ఉపయోగాలపై అవగాహన కల్పించారు. మహిళా కమిషన్ సభ్యురాలు గద్దం ఉమా మాట్లాడుతూ ఆడపిల్లలు ధైర్యంగా ఉండి, ఇలాంటి అవాంఛిత పరిస్థితులను భయపడకుండా ఎదుర్కోవాలని ప్రోత్సహించారు. అనకాపల్లి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. సూర్యలక్ష్మి, సబ్బవరం సిడిపిఒ పరవాడ సీఐ, కాలేజీ ప్రిన్సిపాల్, తహశీల్దార్ పాల్గొన్నారు.

30న అంబేద్కర్, జగ్జీవన్ విగ్రహాల ఆవిష్కరణ

ప్రజాశక్తి - దేవరాపల్లి : మండలంలోని కలిగొట్ల గ్రామంలో నెలకొల్పిన మహనీయులు, రాజ్యాంగ రూపశిల్పి బాబా సాహెబ్ అంబేద్కర్, మాజీ భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలను ఈనెల 30న ఆవిష్కరించనున్నట్లు అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల కమిటీ సభ్యులు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా ఉదయం 8 గంటల నుంచి గ్రామంలో మహనీయుల చిత్రపటాలతో డప్పు కళాకారుల ప్రదర్శన, మహిళల కోలాటం, తీన్మార్ వాయిద్యం, బాణసంచా పేలుళ్లతో ఊరేగింపు ఉంటుందని సంఘం మండల అధ్యక్షులు కాటపల్లి అప్పారావు తెలిపారు. ఉదయం 10 గంటలకు జాతి నేతల విగ్రహాలను ఆవిష్కరిస్తారన్నారు. కార్యక్రమం అనంతరం సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారన్నారు. విగ్రహావిష్కరణలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అంగన్వాడీ కార్యకర్తకు నివాళి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రాయపూర్ ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన కుమార్‌పురం అంగన్వాడీ కార్యకర్త రాజాన మాధురి పార్థివదేహానికి గురువారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము నివాళులు అర్పించారు. అంగన్వాడి యూనియన్ నాయకులు పి నారాయణమ్మ సరోజినీ పద్మ ముత్యాలమ్మ అరుణ తదితరులు పాల్గొన్నారు.

మాధురి మృతదేహానికి నివాళులర్పిస్తున్న సిఐటియు నేతలు

పెన్షన్లపై వైసిపి తప్పుడు ప్రచారం

ప్రజాశక్తి- అనకాపల్లి రూరల్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాలతో భవిష్యత్‌లో తమ మనుగడ కష్టమౌతోందని బెంగతో వైసిపి శ్రేణులు, ఆ పార్టీ అధినేత జగన్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగ జగదీశ్వరరావు అన్నారు. వికలాంగుల పెన్షన్లు రద్దుపై వైసిపి తప్పుడు ప్రచారాలను ఖండించారు. అర్హుల పెన్షన్ ఎవరివీ రద్దు చేయలేదన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో అర్హతలేని వైసిపి కార్యకర్తలకు తప్పుడు వైద్య సర్టిఫికెట్లతో పెన్షన్లు ఇచ్చి ప్రభుత్వ ధనాన్ని కాజేశారని, అటువంటి అనర్హుల్లే తప్ప, నిజమైన అర్హులకు ఎక్కడా అన్యాయం జరగలేదన్నారు. రాజకీయ లబ్ధి పొందడానికి వైసిపి చేస్తున్న విశ్వ ప్రయత్నాలను ప్రజలువిశ్వసించే పరిస్థితి లేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని స్పష్టం చేశారు.

పాడి గేదె మృతిపై విచారణ

ప్రజాశక్తి -వడ్డాది : వింత వ్యాధితో పాడిగేదె మృత్యువాతపై ఈ నెల 25వ తేదీన ప్రజాశక్తి కథనానికి అధికారులు స్పందించారు. బుచ్చి పేట మండలం ఎల్‌బిపి అగ్రహారం గ్రామంలో బాధిత పాడిరైతు వంటకు ఏసు వద్దకు వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు రైతు ఇచ్చిన సమాచారం మేరకు పశువుల్లో అరుదుగా కనిపించే ఎక్యూట్ మాల్‌న్యూట్రీసియన్ డెఫిషియన్సీ అనే వ్యాధితో బాధపడుతూ పాడిగేదె మృతి చెందిందన్నారు. ఇ లాంటి వ్యాధులు ఉన్న పశువు ముందుగా గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. వడ్డాది వెటర్నరీ హాస్పిటల్‌లో డాక్టర్ లేకపోవడంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని,ప్రస్తుతానికి బుచ్చయ్యపేట రాజాం ఆసుపత్రి నుంచి వైద్యులను తాత్కాలికంగా నియమించా మన్నారు. వెటర్నరీ అసిస్టెంట్ మాధవి పాల్గొన్నారు

ఎరువుల యాజమాన్యంపై అవగాహన

ప్రజాశక్తి- అనకాపల్లి : మండలం బాలువాడ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం గురువారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి పి రంగాచారి మాట్లాడుతూ వరి నాట్లు వేసిన తర్వాత ఎరువుల యాజమాన్యం పాటించాలన్నారు. ప్రస్తుతం వరిలో 25 కేజీలు కాంప్లెక్స్ ఎరువు, యూరియా 25 కేజీలు ఎకరానికి వేసుకుంటే పంట ఆశాజనకంగా పెరుగుతుందని సూచించారు. అక్కడక్కడ వరిపైరులో జింకులోపం కనపడుతుందని, దీని నివారణకు జింక్ 10 కేజీలు చొప్పున ఎకరానికి వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బొలువాడ ఎంపిటీసీ విజయ్, సర్పంచ్ వెంకట అప్పారావు, కూటమి నాయకులు సత్యనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు పవన్ కుమార్, ఎపి సిఎన్ఎఫ్ సత్యారావు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా పైలా జన్మదిన వేడుకలు

వైసిపి ముఖ్యనేతల సమక్షంలో కేకు కట్ చేస్తున్న పైలా

ప్రజాశక్తి - పరవాడ : స్థానిక వైసిపి కార్యాలయంలో గురువారం వైసిపి రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి పార్లమెంట్ సహాయ పరిశీలకులు పైలా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, మాజీ ఉప ముఖ్యమంత్రి, బూడి ముత్యాల నాయుడు, మాజీ ఎమ్మెల్యేలు అన్నంరెడ్డి అదీప్ రాజ్, కరణం ధర్మశ్రీ, తైనాల విజయకుమార్, అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ తదితర నేతలు పాల్గొని,పైలాను శాలువాలు, గజమాలతో సన్మానించారు. మొదట కేక్ కట్ చేశారు. పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వుడా మాజీ చైర్మన్ రవిరాజ్, జెడ్‌పిటిసి పి.ఎస్. రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైలపూడి భగవాన్ జై రాం, సబ్బవరం ఎంపిపి బొకం రాము నాయుడు సూర్యకుమారి, యలమంచిలి ఎంపిపి బోదెపు గోవింద్, పెందుర్తి జెడ్‌పిటిసి ఇప్పిలి కనకరాజు, బి.సి. సంఘం జాతీయ అధ్యక్షులు కోటన రాము, ద్రోణంరాజు శ్రీవాత్సవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కా రాము నాయుడు, మండల వైస్ ఎంపిపిలు బూస అప్పలరాజు, బంధం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయొద్దు

- మా ఉనికికే ప్రమాదకరం
- హెటిరో కాలుష్యంతో తీవ్రంగా నష్టపోయాం
- హోం మంత్రి అనితకు మత్స్యకారుల వినతి

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలో రాజయ్యపేట ప్రాంతంలో తలపెట్టనున్న బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయొద్దని ఆ గ్రామానికి చెందిన మత్స్యకార నాయకులు, మత్స్యకారులు హోంమంత్రి వంగలపూడి అనితకు వినతిపత్రం అందజేశారు. నక్కపల్లిలో తహసిల్దార్ కార్యాలయం లో గురువారం ఆ గ్రామానికి చెందిన మత్స్యకారులతో సమావేశం ఏర్పాటు చేశారు. రాజయ్యపేట గ్రామానికి చెందిన పలువురు మత్స్యకారులు, మత్స్యకార నాయకులు పెద్ద సంఖ్యలో తహసిల్దార్ కార్యాలయానికి తరలివచ్చారు.హోం మంత్రి అనిత తమ వద్ద కు వచ్చి మాట్లాడాలని మత్స్యకారులు పట్టుపట్టారు. సిఐ కుమార స్వామి మత్స్యకారులతో మాట్లాడారు. కార్యాలయంలోకి కొంతమంది వచ్చి హోం మంత్రితో మాట్లాడాలని నచ్చ చెప్పారు.దీంతో కొంతమంది మత్స్యకార నాయకులు, మత్స్యకారులు తహసిల్దార్ కార్యాలయంలోకి వెళ్లి తమ సమస్యలను హోం మంత్రి అనిత దృష్టికి తీసుకువెళ్లారు. ఇప్పటికే హెటిరో డ్రగ్స్ కంపెనీ వెదజల్లే కాలుష్యంతో అనేకమంది రోగాల బారిన పడి ఇబ్బందులు పడుతూ ఆసుపత్రి పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో

వినతిపత్రాన్ని ఇస్తున్న మత్స్యకారులు

సముద్రంలో చేపల వేటకు వెళితే ఒక మైళ్ళు దూరంలో చేపలు పడేవని, ఇప్పుడు 30, 40 మైళ్ళు దూరం వెళ్తేనే గాని పడడం లేదని, దీంతో జీవనోపాధి ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తే పూర్తిగా వేట పోతుందని, ఇంకా అనేక రకాలైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంటుందని, తమ ఉనికికే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని మత్స్యకారులు ఆవేదన వెలుబుచ్చారు. భూసేకరణ చేసేటప్పుడు ఏ కంపెనీ ఏర్పాటు చేస్తారో తమకు తెలియజేయలేదని, అప్పుడే బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తానని చెప్పి ఉంటే, తామంతా భూములు ఇచ్చేవాళ్లం కాదని స్పష్టం చేశారు. గ్రామానికి అర కిలోమీటర్ దూరంలో పరిశ్రమలు ఏర్పాటుకు నిర్మాణాలు చేపట్టాలని కేంద్ర పర్యావరణ నిబంధనలు తెలియజేస్తున్నప్పటికీ, ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న నిర్మాణ పనుల్లో అవేమి పాటించకుండా గ్రామానికి ఆనుకుని రోడ్లు, ఇతర నిర్మాణాలు చేపడుతున్నారని ఇది పూర్తిగా చట్ట విరుద్ధమన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేస్తే గ్రీన్ జోన్ పాటించాలని ఇక్కడ మాత్రం లేదన్నారు. పర్యావరణానికి, ప్రజలు ఆరోగ్యానికి, మత్స్యకారుల జీవనోపాధికి నష్టం కలిగించే బల్క్ డ్రగ్ పార్క్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఏర్పాటు చేయకుండా చూడాలన్నారు. ప్రస్తుతం హోం మంత్రిగా ఉన్న తమరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటును వ్యతిరేకించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ, బల్క్ డ్రగ్ పార్క్ గత ప్రభుత్వంలో మంజూరు అయ్యిందన్నారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ, ఎంపిటిసి సభ్యులు పిక్కి సత్తియ్య టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాజేష్

నూకాంబిక ఆలయ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:అబీద్ సెంటర్లో నూకాంబిక అమ్మవారి ఆలయ కమిటీని గురువారం దేవాదాయ శాఖ ఈవో సాంబశివరావు సమక్షంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ పాల్గొన్నారు. నూకాంబిక అమ్మవారి ఆలయ చైర్మన్ కొరుప్రోలు శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ దాడి శ్రీను, కమిటీ సభ్యులతో ఈవో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ చైర్మన్ కురుప్రోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ జాలుమూరి బంగారు రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, రావణపల్లి ఆవ చైర్మన్ రాజేశ్వరరావు, కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, లాలం మురళీకృష్ణ పాల్గొన్నారు.

1న రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గొలుగొండ:సెప్టెంబర్ 2వ తేదీన జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా నర్సీపట్నం నియోజకవర్గంలో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు జనసేన నర్సీపట్నం నియోజకవర్గ నాయకులు అప్పన ఎన్ఎస్ఎ.దొరబాబు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 1న గొలుగొండ మండలం కృష్ణదేవిపేట గ్రామంలో ఉదయం 9 గంటలకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని జనసైనికులు, ఆయా గ్రామస్థులు విజయవంతం చేయాలని కోరారు.

ఎమ్మెల్యేను సత్కరిస్తున్న చిన్న

ఎమ్మెల్యేను కలిసిన చిన్నా

ప్రజాశక్తి-రావికమతం: ఇటీవల నూతనంగా నియమితులైన మేడివాడ కోపరేటివ్ సొసైటీ చైర్మన్ గూటాల చిన్న చోడవరం శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజును గురువారం ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మేడివాడ కోఆపరేటివ్ సొసైటీ పరిధిలో ఉన్న రైతంగానికి మంచి సేవలు అందించి వారి వద్ద మన్ననలను పొందాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ గూటాల చిన్న మాట్లాడుతూ తమకు ఈ పదవిని అప్పగించిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఈ ఈర్లే శ్రీరామమూర్తి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి -మాడుగుల:ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తెలిపారు. గురువారం మాడుగులలో ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని, డిగ్రీ కళాశాల నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీకి ముఖద్వారం మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రి అందరికీ పెద్దదిక్కుగా నిలుస్తుందన్నారు. దీంతో గత ప్రభుత్వ హయంలో ప్రారంభించిన నూతన ఆసుపత్రి భవణ నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో, పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు 2కోట్లు నిధులు మంజూరు చేశామన్నారు. నూతన భవనం సెప్టెంబర్ ఒకటిన ప్రారంభించడం జగుతుందని చెప్పారు. వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా ఉన్నతాధికారులతో మాట్లాడతామన్నారు. డిగ్రీ కళాశాల నిర్మాణానికి సంబంధించి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తన నిధులు నుంచి కోటి రూపాయలు మంజూరు చేశారన్నారు. జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ మరో పది లక్షల రూపాయలు నిధులు డిగ్రీ కళాశాల నిర్మా ణానికి మంజూరు చేస్తానని ప్రకటించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పన్ పుప్పాల అప్పలరాజు, టీడీపీ మండల, అధ్యక్ష, కార్యదర్శులు నందాపు సన్యాసిరావు, పుప్పాల రమేష్, పట్టణ అధ్యక్ష కా ర్యదర్శులు పుప్పాల లక్ష్మీనారాయణ, బాబు, పెద్దేరు జలాశయం చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ లెక్కల కాశిబాబు, సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న ప్రముఖులు, కమిటీ సభ్యులు

ఘనంగా మరిడిమాంబ పండగ

ప్రజాశక్తి-కోటవురట్ల:మండల కేంద్రంలో మరిడిమాంబ అమ్మవారి పండగ గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతియేటా గ్రామస్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయాన్ని సుందరంగా పూలమాలలతో అలంకరించారు. కమిటీ సభ్యులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు, పలువురు దాతలు తీర్థప్రసాదాలు అందించడంతోపాటు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, మాజీ సర్పంచ్ దాసరి వెంకటరావు, మాజీ టిడిపి మండల అధ్యక్షులు జానకి శ్రీను, ఎంపిటిసి సభ్యులు సూర్యారావు, టిడిపి సీనియర్ నాయకులు జానకి హరి, టిడిపి పట్టణ అధ్యక్షులు కసిరెడ్డి యేసు, పినపాత్రని బాబ్జి, పల్లెల నాగేష్ పాల్గొన్నారు.

సచివాలయాలకు సకాలంలో హాజరు కావాలి

ప్రజాశక్తి-రావికమతం:సచివాలయ సిబ్బంది నిర్ణీత సమయానికి విధులకు హాజరు కావాలని ఎంపీడీవో సీతారామస్వామి తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సచివాలయ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరు విధులకు సమయానికి హాజరు కాని పక్షంలో శాఖా పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. చాలామంది సమయానికి విధులకు హాజరు కానట్లు పలు ఫిర్యాదులు తమ దృష్టికి రావడం జరిగిందన్నారు. మరలా అటువంటి సమస్య ఎక్కడైనా తలెత్తితే చర్యలు తప్పవన్నారు. సెప్టెంబర్ నెల నుంచి అంగన్వాడీలను పింఛన్ల పంపిణీ విధుల నుండి తప్పించారని,

మాట్లాడుతున్న ఎంపిడిఒ

సచివాలయ సిబ్బంది గమనించి బాధ్యతాయుతంగా చేయాలని తెలిపారు. సూర్య ఘర్ పథకం పైన గ్రామాలలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న కృష్ణబాబు

తెలుగు భాషపై మక్కువ పెంచుకోవాలి

ప్రజాశక్తి -పాయకరావుపేట: పట్టణంలోని శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల్లో గురువారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రముఖ సాహితీవేత్త, పెద్దాపురం మహారాణి కళాశాల విశ్రాంత ఆచార్యులు డాక్టర్ జోస్యుల కృష్ణబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యార్థులు మాతృ భాష పట్ల మమకారం కలిగి ఉండాలని అన్నారు. ఆధునిక కవులను విద్యార్థులకు పరిచయం చేశారు. తెలుగు బాష పట్ల అభిమానాన్ని విద్యార్థి దశ నుంచి అలవర్చుకోవాలని తెలిపారు. విద్యార్థులకు బాల గేయాలు, శతక పద్యాల పోటీలు, కథా రచన వంటి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, అకడమిక్ ఇంఛార్జిలు పాల్గొన్నారు.

పెరిగిన తాచేరు ఉధృతి

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట: వడ్డాది చోడవరం మధ్య రాకపోకలకు మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు

ప్రవహిస్తున్న నీరు

కనిపిస్తున్నాయి. విజయరామరాజుపేట వద్ద తాచేరు కాజు వే గత పది రోజుల క్రితం పైనుంచి వచ్చిన వర్షాలకు కొట్టుకుపోయిన సంగతి విధితమే. గత రెండు రోజులుగా కురిసిన పైనుంచి నీరు అధికంగా రావడంతో గతం కంటే ఎక్కువగా నీరు ప్రవహిస్తుంది. కాజ్ వేకు మరమ్మతులు చేస్తే చోడవరం, వడ్డాది మధ్య రాకపోకలు జరుగుతాయి. గత కొద్దిరోజులుగా వర్షాలు అధికంగా కురవడంతో ఉధృతి ఎక్కువగా ఉండడంతో మరికొన్ని రోజులు మరమ్మతులు చేసే అవకాశం లేదు. ఈ కాజువే కొట్టుకుపోవడంతో ప్రత్యామ్నాయంగా రాకపోకలు వడ్డాది కస్పా రోడ్డు నుండి సాగుతున్నాయి. ఈ రోడ్డు ఇరుకుగా ఉండడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు తప్పుకునే అవకాశం లేక పోవడంతో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు.

పండ్ల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - నర్సీపట్నం టౌన్: స్థానిక పండ్ల దుకాణాల్లో గురువారం ఫుడ్ సేఫ్టీ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు కొన్ని శాంపిల్స్ సేకరించారు. పండ్ల నిల్వ, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ''కార్బైడ్, కృత్రిమ రంగులు వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పండ్లు సహజ రీతిలోనే విక్రయించాలని ఫుడ్ సేఫ్టీ అధికారి తెలిపారు.నాణ్యమైన పండ్లే అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

తనిఖీలు చేస్తున్న అధికారులు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న మహిళా నేతలు

ఐద్వా జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:ఈనెల 31న కశింకోటలో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ గౌరీ, కేవీ సూర్యప్రభలు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ మినిస్టేడియం వద్ద గురువారం కోరారు. పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలు, చిన్నారులపై దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. మహిళలకు రక్షణ కరువైందన్నారు. , మద్యం ఏరులై పారుతుందని తెలిపారు. స్కీం వర్కర్స్‌కు కనీస వేతనం ఇవ్వాలని, ఫ్రీ బస్సులు చాలక మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారని, వాటి సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్య, నూకరత్నం పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో అనన్య సత్తా

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలోని రేబాక గ్రామ ంలో రైడ్ అండ్ రైజ్ స్కూల్‌లో 6వ తరగతి విద్యార్థిని నయన్ అనన్య రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ అవినాష్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ, కాకినాడలో ఈనెల 22 నుంచి 25వ తేదీ వరకు రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 2వ రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో నయన్ అనన్య పాల్గొని తన సత్తా చాటిందన్నారు. రైడ్ అండ్ రైజ్ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా ఆటలలోనూ ప్రతిభ కనబరుస్తుండటం పట్ల సంతోషం వ్యక్తం చేసారు.రాష్ట్ర స్థాయి పోటీలలో తమ స్కూలు విద్యార్థి విజయం సాధించడం పాఠశాలకు గర్వకారణం అని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు సత్తాచాటిన నయన్ అనన్యను అభినందించారు.

మెడల్ చూపుతున్న అనన్య

వరి నాట్లను పరిశీలిస్తున్న ఏఓ

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-రావికమతం:వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాల మేరకు వరి నాట్లు వేసుకోవాలని రావికమతం వ్యవసాయ అధికారి రమేష్‌బాబు తెలిపారు. మండలంలో చీమలపాడు, జడ్.కొత్తపట్నం గ్రామాలలో గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి నాట్లు వేసేటప్పుడు కాలిబాటలు తప్పనిసరిగా ఉంచడంతో పంటకు ఎంత మేలు జరుగుతుందన్నారు. పంటకు గాలి తగలడంతో పాటు, చీడపీడలు కూడా దూరమవుతాయన్నారు. నాటిన 30 రోజులలో కలుపు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మాధురి,శివ, రైతులు పలువురు పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరులకు జోహార్లు

గోపాలపట్నంలో...

దేవరాపల్లిలో నివాళి అర్పిస్తున్న వెంకన్న తదితరులు

ప్రజాశక్తి-దేవరాపల్లి : విద్యుత్ అమరవీరుల పోరాటం చిరస్మరణీయమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు డి. వెంకన్న అన్నారు. దేవరాపల్లిలో విద్యుత్ అమరవీరుల చిత్రపటాలకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో భీమాలమ్మ, లక్ష్మి, శ్రీను, పెంటయ్య పాల్గొన్నారు.

రావికమతం:మండలంలో టి. అర్జాపురం, చీమలపాడు పంచాయతీ పరిధిలో డోలవని పాలెం, కల్యాణపులోవలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేత గోవిందరావు, సింగారపు వలసయ్య, పాడి బెన్నయ్య, మహిళలు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: విద్యుత్ అమర వీరులకు సిపిఐ, సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు అడిగర్ల రాజు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ, సిపిఎం నాయకులు ఎల్.గౌరి మాట్లాడుతూ, స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని విరమించు కోకపోతే మరో విద్యుత్ పోరాటాన్ని చవిచూడాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కేవీ సూర్య ప్రభ, డి. శివ, ఫణీంద్ర, కొండలరావు, పాల్గొన్నారు.

రోలుగుంట:మండలంలోని అర్ల గ్రామంలో విద్యుత్ ఉద్యమ వీరులకు సీపీఎం ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ, వారి పోరాట స్పూర్తితో విద్యుత్ సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు.

మాడుగుల:స్థానిక బస్టాండ్లో విద్యుత్ అమర వీరుల చిత్రపటాలకు పూల మాలల వేసి నివాళులు అర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి, కె.భవాని మాట్లాడుతూ, విద్యుత్తు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుందర్ రాజు, చిన్న, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు గురుగమ్మయ్య, వె చలపు ఈశ్వరరావు పాల్గొన్నారు.

కె.కోటపాడులో...

పెందుర్తి : జివిఎంసి 97వ వార్డు పరిధి సుజాతనగర్ జంక్షన్ వద్ద సిపిఎం గోపాలపట్నం జోన్ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్తు అమరవీరుల ప్రతిజ్ఞా దినం నిర్వహించారు. విద్యుత్తు అమరవీరులకు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఎం గోపాలపట్నం జోన్ కార్యదర్శి బి.జగన్ మాట్లాడుతూ కేంద్రం, ఆంధ్రలో ఎవరు అధికారంలో ఉన్నా ప్రపంచ బ్యాంకు ఆదేశిత సంస్కరణలనే అమలు చేస్తున్నారని విమర్శించారు. సిపిఎం నాయకులు బి.వెంకట్రావు, కె.అప్పలనాయుడు, ప్రభుదేవా, నాగరాజు,షేక్ జిలాని, పోతురాజు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో...

అనకాపల్లి:అనకాపల్లి గవరపాలెం అంబేద్కర్‌నగర్లో గురువారం స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజాసంఘాలు పిలుపుమేరకు ప్రతిజ్ఞ దినం నిర్వహించారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు పెంటకోట శ్రీనివాసరావు అంబేద్కర్ నగర్ వాసులు, నూకరాజు వెంకటేశు, లలితా,అప్పారావు పాల్గొన్నారు. సిపిఎం మండల కార్యదర్శి గంటా శ్రీరామ్ పాల్గొని మద్దతును తెలిపారు.

పెందుర్తిలో...

అనకాపల్లి పార్టీ కార్యాలయంలో సిపిఐ నేతలు ఘనంగా నివాళులర్పించారు. సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామ నాయుడు, నాయకులు వై.ఎన్. భద్రం, వియ్యపు రాజు పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలం ఆనందపురం గ్రామంలో విద్యుత్ అమరవీరుల సంస్కరణ సభ జరిగింది సిపిఎం మండల నాయకులు ఎర్ర దేవుడు, ఎపి రైతు సంఘం మండల కార్యదర్శి వనం సూర్యనారాయణ మాట్లాడారు.

మాడుగులలో...

జగన్నాథస్వామి, లక్ష్మణరావు, మహేష్, లక్ష్మి, రాజు పాల్గొన్నారు.

మధువాడ : మధురవాడ జోనల్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అమరుల చిత్రపటానికి సిపిఎం నాయకులు ఎ.గురుమూర్తిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఎం నాయకులు డి.అప్పలరాజు, పి.రాజుకుమార్, బి.భారతి, కె.రాము, డి.కొండమ్మ, ఎ.లక్ష్మణ, సిహెచ్. శేషుబాబు, ఎస్.పైడితల్లి పాల్గొన్నారు.

గోపాలపట్నం : విద్యుత్ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ గోపాలపట్నం పెట్రోల్ బంకు వద్ద ప్రతిజ్ఞ సిపిఎం ఆధ్వర్యాన ప్రతిజ్ఞ చేశారు. సిపిఎం గోపాలపట్నం జోన్ కార్యదర్శి బి.జగన్, నాయకులు బలివాడ వెంకట్రావు, అనసూయ, ముద్దాడ ప్రసాదు, పి.వెంకటరెడ్డి, ఎం.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

గాజువాక : విద్యుత్ అమరవీరులకు భెల్ గాజువాక యూనిట్ సిపిఎం నాయకులు నివాళులర్పించారు. యూనియన్ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జిటిపి.ప్రకాష్, కె.నారపరెడ్డి, కె.విజయ్‌కుమార్, ఎస్.అప్పారావు, ఎస్.జగన్నాథరావు, జి.రాంబాబు, జి.చిన్నబాబు, పి.శివరాం పాల్గొన్నారు. జివిఎంసి 68వ వార్డు పరిధి అక్కిరెడ్డిపాలెంలోనూ సిపిఎం ఆధ్వర్యాన ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జె.శ్రీలక్ష్మి, ఎం.సుబ్బన్న, దాసరి అప్పారావు, జె.కోటేశ్వరరావు, వనమాడ అప్పలరాజు, ఎ.లోకేశ్వరరావు పాల్గొన్నారు. బానోజితోట, అజీమాబాద్, మింది గ్రామాల్లోనూ ప్రతిజ్ఞ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సిపిఎం నాయకులు ఎం.రాంబాబు, ఆర్.నాగేశ్వరరావు, ఎం.నాగేశ్వరరావు, లోకేష్, బి.వెంకట్రావు, ఎల్.బంగారు నాయుడు, కామేశ్వరి పాల్గొన్నారు.

రావికమతంలో ప్రతిజ్ఞ చేస్తున్న నేతలు, గిరిజనులు

రోడ్డు మరమ్మతు చేపట్టాలి

సిపిఎం ఆధ్వర్యాన నిరసన

ప్రజాశక్తి : రావికమతం:బి. ఎన్ రోడ్డుపై భారీ గోతులను పూడ్చాలని మండలంలో కొత్తకోటలో సిపిఎం ఆధ్వర్యంలో కొత్తకోటలో మొక్కలు నాటి నిరసన చేపట్టారు . ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే.గోవిందరావు మాట్లాడుతూ, చోడవరం నుండి నర్సీపట్నం రోడ్డు చెరువులను తలపించే విధంగా ఉండడంతో పాదచారులు, వాహన చోధకులు పలు ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలో ఉన్న ఈ రోడ్ల గుండా సుమారు 15 లక్షల మంది ప్రజలు నిత్యం ప్రయాణాలు సాగిస్తూ ఉంటారన్నారు. విషయమై ఇప్పటికే చోడవరం కోర్టులో పలువురు లాయర్లు పిటిషన్ వేయడం జరిగిందన్నారు. విజయరామరాజుపేట, వడ్డాది వద్ద ,బ్రిడ్జిలు కూలిపోయి సుమారు నాలుగు ఏండ్లు గడుస్తున్నా నేటికీ వాటి వంక చూసే నాధులు కనిపించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటి ఫలితంగా రవాణా మార్గం పూర్తిగా స్తంభించిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వారం రోజుల్లోగా వడ్డాది, విజయరామరాజుపేట వద్ద కాజ్వే నిర్మాణాలు నిర్మాణాలు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నిర్మాణాలు చేపట్టకపోతే తాచేరు వంతెన వద్ద భారీ ఎత్తున ధర్నా, దీక్షకు దిగడం ఖాయమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు అర్జున్ రావు, నాయకులు గేమిల వాసు, రాజు, సిపిఐ నాయకులు జోగు రాజు, పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న నాయకులు

ప్రజాశక్తి
ఉద్యోగ విరమణ మరియు షష్ఠిపూర్తి శుభాకాంక్షలు
అతి తక్కువ ధరతో మీ ప్రకటన వేయబడును.
మీ సేవలు మరువలేనివి, మీరెక్కడున్నా మీ శ్రేయస్సును కోరుకుంటాం, అందించండి. ప్రజాశక్తి ద్వారా శుభాకాంక్షలు
మీ సహోద్యోగులు, మీ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులలో ఎవరైనా రిటైర్ అవుతున్నారా? మరియు షష్ఠిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు తెలపాలనుకుంటున్నారా? అయితే అందించండి వారికి అభినందన కుసుమాలు, ఆకాంక్షించండి వారి సుఖమయ జీవితాన్ని ప్రజాశక్తి ద్వారా తెలియజేయండి.
ఉద్యోగ విరమణ
షష్ఠిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు
మరిన్ని వివరాలకు మా స్థానిక ప్రతినిధులను సంప్రదించండి

సిటీ	9490099125	పూర్ణమార్కెట్	9490099676
మధురవాడ	8008596645	జగదాంబ	9490099434
గాజువాక	9849392359	జివియంసి	9490099483
అనకాపల్లి	8008736188	ద్వారకానగర్	9490099672
చోడవరం	9490099141	కంచరపాలెం	9490099135
నర్సీపట్నం	9440280411	మాదవధార	9490099675
పాడేరు	9490099142		
రంపచోడవరం	9440165617		